సోమశిలలో 13.415 టీఎంసీల నిల్వ



అనంతసాగరం, మార్చి 12 : సోమశిల పూర్తిసామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా మంగళవారం నాటికి జలాశయంలో 13.415 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. దిగువ డెల్టాకు 1600, ఉత్తరకాలువకు 600, దక్షిణ కాలువకు 400 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.



కవాతులో పాల్గొన్న పోలీసులు, కేంద్ర బలగాలు



బీఎస్ఎఫ్ సిబ్బందిపై కురిసిన పూలు

మేమున్నాం.. స్వేచ్ఛగా ఓటేయండి!

- నెల్లూరులో బీఎస్ఎఫ్, పోలీసుల కవాతు

నెల్లూరు (క్రైం), మార్చి 12 : స్వేచ్ఛగా ఓటేయండనే సంకేతంతో ఓటర్లలో ఆత్మస్థైర్యం నింపేలా బీఎస్ఎఫ్ బలగాలతో కలిసి పోలీసులు మంగళవారం నెల్లూరు నగరంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఆత్మకూరు బస్టాండు నుంచి కేవీఆర్ పెట్రోల్ బంకు వరకు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా నగర డీఎస్పీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, గత ఎన్నికల కేసుల్లో ఉన్న వ్యక్తులను బైండోవర్ చేసుకున్నామని, లైసెన్సు కలిగిన ఆయుధాలను డిపాజిట్ చేసుకున్నట్లు చెప్పారు. ఎక్కడైనా అక్రమమద్యం నిల్వలు, పంపిణీ తదితరాలను గుర్తిస్తే డయల్ 112, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కవాతులో బీఎస్ఎఫ్ కమాండెంట్ కేపీ కౌర్, నగర ఇన్‌స్పెక్టర్లు బి అశోక్‌కుమార్, బాబి, కల్యాణ్‌రాజు, అల్తాఫ్ హుసేన్, పీవీ నారాయణ, వీరానాయక్, నార్త్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శివాజీ, ఎస్ఐలు, బీఎస్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా, ఎన్నికల నిర్వహణ కోసం వచ్చిన బీఎస్ఎఫ్ సిబ్బందికి స్వాగతం పలుకుతూ పోలీసులు, సామాన్య ప్రజానీకం పూలవర్షం కురిపించారు.



మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (బుధవారం) : 6.27
సహరి (గురువారం) : 4.53

జగనన్న లేఅవుట్లకు బిల్లులు ఇవ్వండి

- రైతులకు జమకాని ఇన్‌పుట్ సబ్సిడీ
- జడ్పీ స్టాండింగ్ కమిటీలో సభ్యుల విన్నపం

నెల్లూరు (జడ్పీ), మార్చి 12 : జగనన్న లేఅవుట్లలో మౌలిక సదుపాయలు కల్పించిన కాంట్రాక్టర్లకు వెంటనే బిల్లులు మంజూరు చేయాలని జడ్పీ స్టాండింగ్ కమిటీలో పలువురు సభ్యులు పట్టుబట్టారు. మంగళవారం నెల్లూరులోని జడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ జిల్లాలో హౌసింగ్, పరిశ్రమలు, పశుసంవర్ధక, ఉద్యాన శాఖల్లోని పలు అంశాలపై సమీక్షిస్తున్నట్లు తెలిపారు. స్టాండింగ్ కమిటీ సభ్యులు మల్లు సుధాకర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, రామాంజనేయులు యాదవ్, తాజుద్దీన్ తదితరులు మాట్లాడుతూ జగనన్న లేఅవుట్లలో పనులు పూర్తి చేసి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు బిల్లులు మంజూరు కాలేదన్నారు. హౌసింగ్, డ్వామా శాఖల నుంచి బిల్లులు రావాలని తెలపగా, ఇందుకు అధికారులు వివరణ ఇస్తూ త్వరలోనే బిల్లులు మంజూరు అవుతాయన్నారు. గత తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేసినా జిల్లాలో చాలా మంది రైతుల ఖాతాల్లో నగదు జమ కాలేదని, ఆ నిధులు ఎక్కడ ఉన్నాయో పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే ఒక నిమ్మ పంటకు మాత్రమే ఇన్సూరెన్స్ కల్పిస్తున్నారని, బొప్పాయి పంటకూ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. దీనిపై నివేదిక ప్రభుత్వానికి పంపుతామని అధికారులు తెలిపారు. అనంతరం హౌసింగ్ పీడీ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణాలకు ఎన్నికల కోడ్‌తో సంబంధం ఉండదని, అలాగే పెండింగ్ బిల్లులకు నిధులు మంజూరై ఉన్నాయని చెప్పారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించి వేగంగా నిర్మాణాలు జరిగేలా సభ్యులు కృషి చేయాలని కోరారు.

మబ్బులు కమ్మిన ఆకాశం వర్షానికి సూచికగా ఎలా భావిస్తారో.. ఎన్నికల ముందు జరిగే కొన్ని ఘటనల పట్ల ప్రజలు ప్రతిస్పందించే తీరు వెలువడే ఫలితాలకు సూచికగా లెక్కగడతారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీల కలయికను ప్రజలు అలాంటి పాజిటివ్ కోణంలోనే చూస్తున్నారు. ఈ పొత్తు దివాలా దశలో ఉన్న రాష్ట్రానికి మంచి చేసే మిత్రబంధంగా విశ్లేషించుకొంటున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ సానుకూల విశ్లేషణ మూడు పార్టీలకు ఓటింగ్ శాతాన్ని పెంచే సూచనలు కనిపిస్తున్నాయి. ఆ సూచనలు తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపుతున్నాయి.

- టీడీపీ, జనసేన, బీజేపీ కలయిక రాష్ట్రానికి మేలు చేస్తుందనే నమ్మకం
- తటస్థులు, సానుకూల దృక్పథం కలవారి ఓటింగ్‌పై చూపనున్న ప్రభావం
- వచ్చే ఎన్నికల్లో గెలుపు తథ్యమని ధీమా
- మూడు పార్టీల శ్రేణుల్లోనూ పెరిగిన జోష్
- మారుతున్న అధికార వర్గాల వైఖరి

కూటమి జనపక్షం.

ఫలితం ఏకపక్షం!

నెల్లూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : సాధారణంగా రెండు, మూడు పార్టీలు పొత్తు కడితే ఆ కూటమికి వచ్చే ఫలితాలపై వేసుకునే లెక్కలు, విశ్లేషణలు ఒకవిధంగా ఉంటాయి. ఆయా పార్టీలకు గత ఎన్నికల్లో ఎన్ని ఓట్లు వచ్చాయి.. ఆ రెండు పార్టీలకు వచ్చిన మొత్తం ఓట్ల శాతం ఎంత!? ఏ నియోజకవర్గంలో ఏ పార్టీ బలమెంత!? ఏ పార్టీకి ఏ కులానికి చెందిన ఓటర్లు మద్దతుగా ఉన్నారు? వీరందరూ కలిసిస్తే పెరిగే ఓట్ల శాతం ఎంత? అది ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపుతుంది. ఈ తరహాలో విశ్లేషణలు చేయడం సహజం. అయితే తొలిసారిగా ప్రజలు ఈ పొత్తులను కొత్త కోణంలో విశ్లేషించుకొంటున్నారు. విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం జరిగింది. రాజధానితో పాటు ఉద్యోగ, ఉపాధి రంగాలు, ఆర్థిక వనరులను కోల్పోయింది. ఈ క్రమంలోనే అనుభవజ్ఞుడు, సమర్థుడు అయిన చంద్రబాబు రాష్ట్రానికి అవసరం అని తెలుగుదేశం పార్టీని గద్దెనెక్కించింది. ఆ ఎన్నికల్లో (2014) తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిని ప్రజలు విశ్వసించి గెలిపించారు.

పదేళ్ల తరువాత..

ఇప్పుడు మళ్లీ రాష్ట్ర ప్రయోజనాలు ప్రధాన చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్రం అప్పులపాలై పోయిందని, అభివృద్ధి మచ్చుకైనా జరగలేదని, రేపటి మన రాష్ట్రం పరిస్థితి ఏమిటనే ప్రశ్నలు, అత్యధికశాతం ప్రజల్లో మెదులుతున్నాయి. రాష్ట్రం భవిష్యత్తు గురించిన ఆలోచన, అంతర్మథనం జరుగుతున్న ఈ తరుణంలో బీజేపీ, జనసేనలతో టీడీపీ పొత్తు పెట్టుకోవడాన్ని ఎక్కువ శాతం మంది ప్రజలు రాజకీయ కోణంలో కాకుండా రాష్ట్రానికి ఏమి ప్రయోజనం అనే కోణంలోనే విశ్లేషించుకొంటున్నారు.

వాస్తవానికి దివాలా తీసిన రాష్ట్రం బతికి బట్టకట్టాలంటే కేంద్రంలో అధికారం చేపట్టగలిగే సత్తా కలిగిన ఒక జాతీయ పార్టీ సపోర్టు అవసరం. కేంద్ర ప్రభుత్వం మద్దతు ఉంటేనే రాజధాని, పోలవరం ప్రాజెక్టులతోపాటు అన్ని రకాల సహాయ సహకారాలు రాష్ట్రానికి అందుతాయి. బీజేపీతో పొత్తును ఇప్పుడు మెజారిటీ ప్రజలు ఈ కోణంలోనే చూస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ పొత్తు రాష్ట్రానికి ఎంత మేలు చేస్తుందనే అంశానే ప్రధానంగా మాట్లాడుకొంటున్నారు. ఈ కూటమి పట్ల ప్రజల్లో వ్యక్తమవుతున్న ఈ భావన యువతరం, విద్యావంతులు, ఉద్యోగ వర్గాలు, సానుకూల దృక్పథం కలిగిన ఓటర్లపై ఖచ్చితంగా ప్రభావం చూపుతాయని అంచనా వేస్తున్నారు. ఈ అంచనాలపై ఆయా పార్టీల నాయకులు, క్యాడర్‌లో సమరోత్సాహాన్ని నింపుతున్నాయి.

మారిన అధికార వర్గాల తీరు

పొత్తుల ప్రభావం ఉద్యోగ వర్గాలను నిష్పాక్షిత వైపు నడిపిస్తున్నాయి. మొన్నటి వరకు ప్రజలపై ప్రత్యక్ష ప్రభావం చూపగలిగే పోలీస్, రెవెన్యూ లాంటి శాఖలు పూర్తిగా అధికార పార్టీ చెప్పుచేతల్లోనే ఉండేవి. ఇష్టంగానో, అయిష్టంగానో అధికార దండం చెప్పినట్లు అధికారులు వ్యవహరించేవారు. అయితే బీజేపీతో పొత్తు ఖరారైన గంటల వ్యవధిలోనే తీరు మారింది. ఎన్నికల కోడ్ రాకముందే వీరిలో ఆ మూడ్ వచ్చేసింది. చాలా మంది ఉద్యోగులు ఒక వర్గానికి సాగిలపడి పని చేయడానికి స్వస్తి పలికి నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించడానికి సన్నద్ధం అవుతున్నారు. బీజేపీ పొత్తు కారణంగా జరిగిన కొత్త మేలుగా, తొలి మేలుగా ప్రజలు దీనిని గుర్తిస్తున్నారు. టీడీపీ-జనసేనలు కలిసి పోటీ చేస్తాయన్న ప్రచారం మొదలైన రోజు నుంచే జిల్లాలో రాజకీయ సమీకరణలు మారడం మొదలయ్యాయి. అధికార పార్టీలో తిరుగుబాట్లు ఊపందుకున్నాయి. ఈ రెండు పార్టీ అధికారిక పొత్తు ప్రకటన తరువాత పార్టీ శ్రేణుల్లో మరింత ఊపు వచ్చింది.

నెల్లూరుకు నేడు గవర్నర్ రాక



గవర్నర్ అబ్దుల్ నజీర్

నెల్లూరు (హరనాథపురం) : రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బుధవారం నెల్లూరుకు రానున్నారు. మధ్యాహ్నం 1.40 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 2.55 గంటలకు నెల్లూరు పోలీసు కవాతు మైదా నంలోని హెలిపాడ్‌కు చేరుకుం టారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర కస్తూర్బా కళాక్షేత్రంలో జరిగే పీఎం స్వరాజ్ ప్రారంభ కార్యక్రమంలో గవర్నర్ పాల్గొంటారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లను పరిశీలిస్తారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రుణాల మంజూరు పత్రాలు, ఆయుష్మాన్ హెల్త్ కార్డులు, ఐఐఈ కిట్లు, మెగా చెక్కును గవర్నర్ నజీర్ అందచేస్తారు. అనంతరం హెలికాప్టర్‌లో గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరి వెళతారు. కాగా, పోలీస్ పరేడ్ మైదానం, కస్తూర్బా కళాక్షేత్రంలో జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ హరినారాయణన్, ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు.

భద్రతపై సమీక్ష

నెల్లూరు (క్రైం) : గవర్నర్ పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై పోలీస్ కార్యాలయంలో ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి పోలీస్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రూట్‌మ్యాప్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి భద్రత పెంచాలని, బందోబస్తులో ఎలాంటి పొరపాట్లు తావివ్వకూడదని సూచించారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.

నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయలేమన్నందుకు దౌర్జన్యం

- అధికార పార్టీ నాయకుడి తీరుపై సచివాలయ ఉద్యోగుల ఆగ్రహం



సచివాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

వరికుంటపాడు, మార్చి 12 : నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయడం కుద రదని చెప్పిన సచివా లయ ఉద్యోగిపై అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు మంగళ వారం దౌర్జన్యానికి పాల్పడ్డాడు. దీనిని నిరసిస్తూ సహచర ఉద్యోగులు ఆందోళన చేశారు. తిమ్మారెడ్డిపల్లి సచివాలయంలో సోమవారం డిజిటల్ అసిస్టెంట్ యాదాల ఆదినారాయణ వద్దకు వైసీపీకి చెందిన నాయకుడి అనుచరుడు కంచుపాటి సుధాకర్ తన అనుచరులతో వెళ్లి జగనన్న ఇంటి పట్టాకు రిజిస్ట్రేషన్ చేయాలని పట్టుబట్టారు. ఆన్‌లైన్‌లో పేరు లేనం దుకు చేయడం కుదరదని ఆ ఉద్యోగి చెప్పినా ఆయన వినిపించుకోలేదు. తీవ్ర పదజాలం తో దౌర్జన్యానికి పాల్పడంతోపాటు ఇష్టానుసారంగా ఉద్యోగులందరినీ అసభ్య పదజాలంతో దూషించినట్లు సచివాలయ ఉద్యోగులు తెలిపారు. ఇది తెలుసుకున్న పంచాయతీ కార్యద ర్శుల సంఘం మండల అధ్యక్షుడు కె. ప్రభుదాస్ ఆధ్వర్యంలో పలు గ్రామాలకు చెందిన ఉద్యోగులు మంగళవారం సచివాలయం వద్దకు చేరుకొని మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులపై దాడులకు పాల్పడటం హేయమైన చర్యని దుయ్య బట్టారు. మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ నిరసనలో పంచాయతీ కార్యదర్శులు హరి, వెంకట కృష్ణయ్య, వీఆర్వో చెన్నకేశవులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫిషింగ్ హార్బర్ ప్రారంభం వాయిదా

- సీఎంకు అత్యవసర సమావేశమంటూ కబురు



నిర్మానుష్యంగా ఉన్న సభా ప్రాంగణం

చిత్రగుంట, మార్చి 12 : బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీలో ఫిషింగ్ హార్బర్ ప్రారంభోత్సవం వాయిదా పడింది. సీఎం జగన్ వర్చువల్‌గా ప్రారంభిస్తారని తెలియడంతో ఆ మేరకు అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. మంగళవారం ఉదయమే తాత్కాలిక హాలుకు కలెక్టర్ హరినారాయణన్, జేసీ సేతు మాధవన్, కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, ఆర్డీవో శీనానాయక్, మత్స్య శాఖ జేడీ నాగేశ్వరావు చేరుకున్నారు. ఇంకొద్ది సేపట్లో ఫిషింగ్ హార్బర్ ప్రారంభం అవుతుందని ఎదురుచూస్తున్న తరుణంలో అధికారులకు ఓ కబురు అందింది. ప్రారంభోత్సవాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలియడంతో అక్కడ ఉన్నవారందరిలో నిరుత్సాహం నెలకొంది. ఈ విషయమై ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌కు అత్యవసర సమావేశం ఉన్నందున వాయిదా వేసినట్లు తెలిపారు. రెండు రోజుల్లో ప్రారంభోత్సవ తేదీ ప్రకటిస్తామని చెప్పారు. గడియల్లో తాత్కాలిక హాలును తొలగించడంతో అంతా బోసిపోయింది.

'పది' పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- ప్రత్యేక అధికారిగా మువ్వా రామలింగం
- 30 సెంటర్లలో ఓపెన్ స్కూల్ పరీక్షలు : డీఈవో



నెల్లూరు (విద్య), మార్చి 12 : జిల్లాలో పదో తరగతి పరీక్షలకు విద్యాశాఖ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 18 నుంచి ఆరంభం కానున్న టెన్త్ పరీక్షల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లపై డీఈవో రామారావు మంగళవారం మీడియాకు పలు విషయాలను వెల్లడించారు. ఈ ఏడాది పబ్లిక్ పరీక్షల్లో ప్రశ్నపత్రంపై కోడ్ అమలు చేస్తున్నామని, దీనివల్ల ప్రశ్నపత్రం లీక్ అయ్యేదానికి అవకాశం ఉండదన్నారు. ఒకవేళ ఏదైనా తప్పు జరిగినా ఎక్కడ జరిగిందో క్షణాల్లో తెలిసిపోతుందన్నారు. తనతో సహా పరీక్ష కేంద్రంలోకి ఎవరైనా ఫోన్‌తో అడుగుపెడితే శాఖాపరమైన చర్యలు ఉంటాయన్నారు. ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని చెప్పారు. ఇప్పటికే జిల్లాలోని 48 పోలీస్ స్టేషన్లలో ప్రశ్నపత్రాలు భద్రపరిచామని, పరీక్షకు 30 నిమిషాల ముందు మాత్రమే వాటిని తరలిస్తారని తెలిపారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలమీద కూర్చుని పరీక్ష రాయకుండా అన్ని కేంద్రాల్లో పక్కాగా బెంచీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో జరిగే పరీక్షలను పర్యవేక్షించేందుకు మువ్వా రామలింగంను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు చెప్పారు. కాగా, ఈనెల 18 నుంచే ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ పరీక్షలను కూడా నిర్వహిస్తున్నట్లు డీఈవో తెలిపారు. దీనికోసంగా మొత్తం 30 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. వీటికి కూడా సాధారణ పదోతరగతి పరీక్షలకు అవలంబిస్తున్న నిబంధనలన్నీ వర్తిస్తాయన్నారు.

కాల్ సెంటర్ ఏర్పాటు..

జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తమకు తెలియచేసేందుకు కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని డీఈవో తెలిపారు. 9989931138, 9000619699, 9000553515, 8919428319 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఏ సమస్యనైనా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు.

మరుభూమికీ ఎన్నిపాట్లో!



ఉలవపాడు మండలంలోని వీరేపల్లి ఎస్సీ కాలనీలో ఏళ్ల తరబడి శ్మశాన వాటికకు దారిలేక పాడె మోయాలంటే పంట పొలాల బురదలో నరకయాతన పడాల్సి వస్తోంది. కాలనీకి ఉత్తరం దిక్కున పంట పొలాలు దాటుకుని శ్మశానానికి వెళ్లాల్సి ఉంటుంది. రెండ్రోజుల క్రితం కాలనీలో కొండమ్మ అనే మహిళ మృతి చెందడంతో అంత్యక్రియల నిర్వహణ కోసం గ్రామస్థులు అవస్థలు పడ్డారు. వరి పొలంలోని బురదలో కాడెను మోసుకొంటూ వెళ్లి దహన సంస్కారాలు చేశారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి శ్మశానానికి దారి సౌకర్యం కల్పించాలని ఎస్సీ కాలనీ వాసులు కోరుతున్నారు.

\- ఉలవపాడు

ప్రొటోకాల్‌కు తిలోదకాలు!


- పనుల ప్రారంభోత్సవ శిలాఫలకాల్లో వైసీపీ నేతల పేర్లు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

కావలి, మార్చి 12 : కావలి పట్టణంలో అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాల్లో ప్రొటోకాల్‌కు తిలోదకాలిచ్చారు. ఏ ప్రభుత్వ కార్యక్రమంలోనైనా ప్రొటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు, అధికారుల పేర్లు మాత్రమే శిలాఫలకాల్లో ఉండాలి. కానీ కావలిలో ఇందుకు విరుద్ధం గా వైసీపీకి చెందిన చోటా నాయకుల పేర్లు సైతం శిలాఫలకాల్లో దర్శనమిస్తున్నాయి.

- కావలి ఏరియా వైద్యశాలలో రూ.15 కోట్లతో నిర్మించిన భవనాన్ని గత నెల 11వ తేదీన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. అయితే అక్కడ ప్రొటోకాల్‌ను అతిక్రమంచి ఏడుగురు వైసీపీ నాయకుల పేర్లను శిలాఫలకంపై చెక్కారు. దీనిపై వైద్యాధికారులను వివరణ కోరగా ప్రారంభోత్సవంతో తమకు సంబంధంలేదని చెప్పుకొచ్చారు.
- గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో పట్టణంలోని 13, 30వ వార్డులలో చేపట్టిన అభివృద్ధి పనులను ఈ నెల 11వ తేదీన అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. 13వ వార్డులో వేసిన శిలాఫలకంలో 9 మంది వైసీపీ నాయకుల పేర్లు పెట్టారు. 30 వార్డులో సైతం ఆరుగురి వైసీపీ నాయకులు పేర్లు శిలాఫలకంలో చెక్కారు.

వీపీఆర్ పేరు లేకుండా..


గత నెల 11వ తేదీన కావలి ఏరియా వైద్యశాల భవనం ప్రారంభ శిలాఫలకంలో రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేరు ఉంది. అయితే అప్పట్లో ఆయన వైసీపీలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన వైసీపీని వీడటంతో ఈ నెల 11న మున్సిపాల్టీలోని అభివృద్ధి పనుల ప్రారంభ శిలాఫలకాలలో మాత్రం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేరు తొలగించారు. ఆయన పదవీ కాలం పూర్తి అయిందనుకోవడానికి ఈ నెల 12న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభానికి సిద్ధం చేసిన శిలాఫలకంలో మాత్రం ఆయన పేరు ఉంది. ఈ శిలాఫలకం ప్రొటోకాల్ పాటించినట్లు ఉంది.



13, 30 వార్డులో ఆవిష్కరించిన శిలాఫలకాల్లోని వైసీపీ నాయకుల పేర్లు

విస్తుపోతున్న ప్రజలు

కావలిలో శిలాఫలకాలను చూసి ఇవి ప్రభుత్వ కార్యక్రమాలా.. వైసీపీ కార్యక్రమాలా అంటూ ప్రజలు విస్తుపోతున్నారు. వాస్తవంగా ఏదైనా అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ శిలాఫలకాలలో ప్రొటోకాల్ కోసం సంబంధిత అధికారులు జిల్లా రెవెన్యూ అధికారి దృష్టికి తీసుకెళ్లి ఆయన అనుమతించిన వారి పేర్లనే శిలాఫలకాల్లో రాయాలి. అయితే ఇక్కడ స్థానిక అధికారులు అలాంటివేమీ చేయకుండా అధికార పార్టీ నేతలు సూచించిన వారి పేర్లనే శిలాఫలకాలపై వేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.



మాకు సంబంధం లేదు

కావలిలోని 13, 30వ వార్డులలో సోమవారం జరిగిన ప్రారంభోత్సవాలు మున్సిపాలిటీకి సంబంధం లేదు. ఈ కార్యక్రమాలకు మా దగ్గర నిధులు లేకపోవడంతో వదిలి వేశామని, కాంట్రాక్టర్లే వారి సొంత నిధులతో శిలాఫలకాలు వేసుకున్నందున అభ్యంతరం చెప్పలేకపోయాం.

\- శ్రావణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్

ప్రశాంతంగా పరీక్షలు రాయనివ్వరా?



ఆత్మకూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన చేయూత సంబరాల సభ

ఆత్మకూరులోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మంగళవారం ఓ వైపు ఇంటర్ పరీక్షలు జరుగు తుండగా, మరో వైపు అదే ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వైఎస్ఆర్ చేయూత సంబరాల బహిరంగసభను నిర్వహిం చారు. అ సభలో డీజే సౌండ్స్‌లో పాటలు, ప్రజాప్రతినిధులు, అధికారుల ప్రసంగాలతో హోరెత్తించారు. ఈ క్రమంలో పరీక్షలు రాసే విద్యార్థులు ఏకాగ్రత కుదరక ఇబ్బందులు పడ్డారు. ఇంకోవైపు హైస్కూలు తరగతులు జరుగుతున్నాయి. ఈ విషయాలు తెలిసినా ప్రిన్సిపాల్‌గాని, హెచ్‌ఎం గాని సభకు అభ్యంతరం చెప్పక పోవడం గమనార్హం. సమాచారం అందుకున్న తహసీల్దారు శినాగిరెడ్డి పాఠశాలకు వెళ్లి విచారణ జరిపారు. మొదట్లో మైక్‌సౌండ్ ఎక్కువగా ఉండడంతో నిర్వాహకులకు తెలియజేశామని, దాంతో సౌండ్ తగ్గించడంతో తమకు ఎలాంటి ఇబ్బంది కలగలేదని ప్రిన్సిపాల్ సమాధానం ఇచ్చారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు నివేదిస్తామని తహసీల్దార్ తెలిపారు.

- ఆత్మకూరు

ఆర్‌అండ్‌బీలో విజి'లెన్స్'!

ఆర్‌అండ్‌బీ జిల్లా సర్కిల్ కార్యాలయం నుంచి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కొన్ని కీలక ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. రోడ్డు టెండర్లలో నకిలీ సర్టిఫికెట్లు పెట్టిన వ్యవహారంపై విచారణ చేస్తున్నారు. గతంలోనే ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ఉన్నతాధికారులు ఆదేశించినా అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో జిల్లా అధికారులు పట్టించుకోలేదు. ఇప్పుడు విజిలెన్స్ విచారణతో ఫేక్ సర్టిఫికెట్లు పెట్టిన కాంట్రాక్టర్‌తో పాటు వారికి సహకరించిన జిల్లా అధికారుల్లో కూడా టెన్షన్ మొదలైంది.

- కీలక ఫైళ్లను స్వాధీనం చేసుకున్న అధికారులు
- నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారంపై ఫిర్యాదులు
- రాష్ట్ర డీజీ ఆదేశాలతో కదలిన జిల్లా అధికారులు
- బాక్స్ టెండర్‌పైనా విచారణ

నెల్లూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సీఆర్‌ఐఎఫ్) నిధులతో 2022, డిసెంబరులో నెల్లూరు-కృష్ణపట్నం రోడ్ల అభివృద్ధికి ఆర్‌అండ్‌బీ అధికారులు టెండర్లు పిలిచారు. అప్పట్లో ఓ వైసీపీ నేత కుమారుడు అర్హత లేకపోయినా ఈ వర్కుకు టెండర్ వేశారు. అక్రమ మార్గంలో టెండర్ దక్కించుకునేందుకు నెల్లూరు జిల్లాలోనే పలు వర్కులు చేసినట్లు నకిలీ అనుభవ సర్టిఫికెట్లతో టెండర్లు దాఖలు చేశారు. ఇదే మాదిరిగా వర్కు విలువలో ఒక శాతం బ్యాంకు గ్యారెంటీ(బీజీ)ను చెల్లించాల్సి ఉండగా అది కూడా ఫేక్ సర్టిఫికెట్ సమర్పించారు. అయితే, ఈ సర్టిఫికెట్లను టెండర్ల దశలోనే అధికారులు గుర్తించి సదరు కాంట్రాక్టర్‌ను డిస్‌క్వాలిఫై చేశారు. నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఏపీ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఆర్డీసీ) ఎండీ, సీఈ గతేడాది జనవరిలో జిల్లా అధికారులను ఆదేశించారు. కానీ సదరు కాంట్రాక్టర్ నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకుడి కుమారుడు కావడంతో రాజకీయ ఒత్తిళ్లతో అధికారులెవరూ పట్టించుకోలేదు.



వెలుగులోకి తెచ్చిన 'ఆంధ్రజ్యోతి'

ఈ వ్యవహారాన్ని 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ కథనం ఆధారంగా కొందరు రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మరోమారు ఏపీఆర్డీసీ ఎండీ, సీఈ గతేడాది జూన్‌లో జిల్లా అధికారులకు రిమైండర్ పంపారు. ఇక చేసేది లేక జిల్లా అధికారులు సదరు కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేశారు. ఆ కాంట్రాక్టర్ ఇచ్చిన వివరణను జిల్లా నుంచి ఏపీఆర్డీసీ ఎండీకు పంపారు. అయితే ఆయన మళ్లీ దానిని తిప్పి పంపుతూ నిబంధనల ప్రకారం ఎటువంటి చర్యలు తీసుకోవాలో సిఫార్సు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఇంతలో సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోకుండా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఆదేశాలు అందినట్లు ఆర్‌అండ్‌బీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అందుకు అనుగుణంగా ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. ఇటీవల కొందరు ఈ అక్రమ వ్యవహారాన్ని విజిలెన్స్ డీజీకి ఫిర్యాదు చేశారు. ఆ క్రమంలో జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మూడు రోజుల క్రితం ఆర్‌అండ్‌బీ కార్యాలయానికి వచ్చి సదరు వర్కుకు సంబంధించిన ఫైల్‌ను తీసుకెళ్లారు. ప్రాథమిక విచారణ జరిపి విజిలెన్స్ డీజీకి కూడా నివేదిక పంపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సదరు కాంట్రాక్టర్‌పై ఎటువంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తిగా మారింది.

అధికారుల మెడకు ఉచ్చు

తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకొని సదరు కాంట్రాక్టర్ అనేక అవకతవకలకు పాల్పడ్డారని ఉన్నతాధికారులకు ఆధారాలతో సహా ఫిర్యాదులు అందాయి. 2021-22లో వరదల కారణంగా దెబ్బతిన్న నెల్లూరు - మైపాడు రోడ్డు (వయా కుడితిపాలెం) మరమ్మతులకు ఎఫ్‌డీఆర్ కింద టెండర్లు పిలిచారు. 11/6 నుంచి 12/4 కిలోమీటర్ వరకు మరమ్మతులు చేసేందుకు రూ.60 లక్షల అంచనాలతో కలెక్టర్ ద్వారా అనుమతులు తీసుకున్నారు. సాధారణంగా రూ.5 లక్షలు దాటిన వర్కులకు ఆన్‌లైన్ టెండర్లు పిలవాల్సి ఉంటుంది. అయితే ఈ వర్కుకు సంబంధించి బాక్స్ టెండర్ పిలిచారు. అది కూడా షార్ట్ కాల్ అంటూ మూడు రోజుల గడువు ఇచ్చారు. కానీ ఈ విషయం బయటకు పొక్కకుండా సదరు కాంట్రాక్టర్ మేనేజ్ చేసుకొని ఆ వర్కును ఆయనే దక్కించుకున్నారు. దీనిపై కూడా అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. క్షేత్రస్థాయిలో వర్కు కూడా పూర్తిస్థాయిలో చేయకుండానే బిల్లులు చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించి వివరాలను కూడా విజిలెన్స్ అధికారులు సేకరిస్తున్నట్లు సమాచారం. వైసీపీ నాయకుల ఒత్తిడికి తలొగ్గి వ్యవహరించిన ఆర్‌అండ్‌బీ అధికారుల మెడకు కూడా ఇప్పుడు ఉచ్చు బిగుసుకుంటోంది. రాష్ట్ర ఉన్నతాధికారులు ఆదేశించినా చర్యలు తీసుకోకపోవ డంతో విజిలెన్స్ అధికారులు వారిని కూడా బాధ్యులను చేసినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం ఇప్పుడు ఆర్‌అండ్‌బీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఆర్‌అండ్‌బీ ఎస్ఈ గంగాధర్‌ను వివరణ కోరగా విజిలెన్స్ అధికారులు అడిగిన ఫైళ్లను అందజేశామని చెప్పారు.

కట్టుదిట్టంగా ఇంటర్ పరీక్షలు : ఆర్ఐవో



సిబ్బందికి సూచనలిస్తున్న ఆర్ఐవో శ్రీనివాసులు

నెల్లూరు (విద్య), మార్చి 12 : జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహిసున్నామని ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి (ఆర్ఐవో) డాక్టర్ ఏ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం పరీక్షల సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. ఇప్పటి వరకు పరీక్షలు సజావుగా సాగాయని, మిగిలిన కూడా విజయవంతంగా పూర్తిచేసేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. కాగా, మంగళవారం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఫిజిక్స్-1, ఎకనామిక్స్-1, ఒకేషనల్ పరీక్షలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 81 కేంద్రాల్లో జరిగిన పరీక్షలకు జనరల్ విద్యార్థులు 26,539 మందికిగాను 25,748 మంది హాజరుకాగా 791 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్‌లో 1,300 మందికి 1,130 మంది హాజరుకాగా 170 మంది గైర్హాజరయ్యారు. మొత్తంగా 27,839 మంది విద్యార్థులకుగాను 26,878 మంది హాజరయ్యారు. 961 మంది గైర్హాజరయ్యారు. ఆర్ఐవో, డీవీఈవో మధుబాబు, డీఈసీ సభ్యులు, స్క్వాడ్ కలిపి మొత్తం 40 కేంద్రాలను పరిశీలించారు.

కేన్సర్ ఆసుపత్రి ఏర్పాటుపై సమీక్ష

- రెడ్‌క్రాస్ ఆసుపత్రిని పరిశీలించిన డీఎంఈ నరసింహ



వైద్యాధికారుల సమీక్షలో డీఎంఈ డాక్టర్ నరసింహ

నెల్లూరు (వైద్యం), మార్చి 12 : ప్రభుత్వ వైద్య కళాశాల ప్రాంగణంలో కేన్సర్ ఆసుపత్రి ఏర్పాటుకు తగిన వసతులపై మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నరసింహ మంగళవారం పరిశీలన జరిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించారు. వార్డులలో రోగులకు అందుతున్న వైద్య చికిత్సలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వైద్య కళాశాల పరిధిలో కేన్సర్ విభాగం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించటంతో ఆ దిశగా పరిశీలన చేపట్టారు. రెడ్‌క్రాస్ కేన్సర్ విభాగాన్ని కూడా పరిశీలించారు. దానిని ప్రభుత్వ విభాగంలో కలుపుకునే అంశంపైనా చర్చించారు. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్యాధికారులతో డీఎంఈ సమీక్షించారు. ఆసుపత్రిలో వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని పలువురు వైద్యులను డాక్టర్ నరసింహను కోరారు. అవసరమైన వసతుల కల్పనలో రూ.2 లక్షల విలువ చేసే వాటికి టెండర్లు అక్కర్లేదని, నేరుగా కొనుగోలు చేయవచ్చని డీఎంఈ సూచించారు. వైద్య విద్యార్థులు కూడా డీఎంఈని కలిసి తమకు లెక్చరర్ గ్యాలరీ కావాలని, క్రీడా మైదానం అందుబాటులోకి తీసుకురావాలని, ఆడిటోరియం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధరాదేవి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్, అడిషనల్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర, జీజీహెచ్ అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ మస్తాన్‌బాషా, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ కళారాణి తదితరులు పాల్గొన్నారు.

గోవాలో కారు ప్రమాదం

- మైపాడు యువతి మృతి



కారు ప్రమాదంలో మృతిచెందిన పూజిత (ఫైల్)

ఇందుకూరుపేట, మార్చి 12: మండలంలోని మైపాడు గ్రామానికి చెందిన యువతి పూజిత (25) గోవాలో కారు ప్రమాదంలో మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. గోవాలో టూరిజం డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న పూజిత సోమవారం విధులకు హాజరయ్యేందుకు వెళుతుం డగా ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు కేసునమోదు చేసి మృతదేహాన్ని మంగళవారం మైపాడుకు తరలించారు. ఈ ఘటనతో మైపాడు గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న కారు

- ముగ్గురికి గాయాలు



నుజ్జునుజ్జు అయిన కారు

మనుబోలు, మార్చి 12: కారు అదుపుతప్పి డివైడర్‌ని ఢీకొనడంతో ముగ్గురికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని వైఎస్ఆర్ కూడలి వద్ద మంగళవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. విజయవాడ నుంచి బెల్లం వెంకట పిచ్చయ్య, చిన్న అజయ్ కృష్ణారెడ్డి కారులో చెన్నై వైపు వెళ్తున్నారు. అతివేగంగా వెళ్తూ ముందు వెళ్తున్న వాహనాన్ని అధిగమించబోయి కారు అదుపు తప్పి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను ఆపై సిగ్నల్ పోల్‌ను ఢీకొని అవతల మార్గంలో నెల్లూరు వైపు వెళ్తున్న లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ అంబటి ప్రేమ్‌కుమార్‌తోపాటు కారులోని వెంకట పిచ్చయ్య, అజయ్‌కృష్ణారెడ్డికి గాయాలయ్యాయి. ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో ప్రాణా పాయం తప్పింది. కారు నుజ్జునుజ్జు అయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	130
లేయర్ లైవ్	73
స్కిన్ చికెన్	230
స్కిన్‌లెస్	256
లేయర్	125

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ. 6281
వెండి కిలో ధర	రూ. 75,000
వెండి ఒక గ్రాము	రూ. 77.00

గుర్తుతెలియని వృద్ధురాలి మృతి



వృద్ధురాలి మృతదేహం

నెల్లూరు(క్రైం), మార్చి 12: నెల్లూరులోని వేదాయపాళెం రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహాన్ని మంగళవారం స్థానికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. రైల్వే ఎస్ఐ జీ మాలకొండయ్య ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. రైలు ఢీకొనడం వల్ల తీవ్ర గాయాలతో వృద్ధురాలు మృతి చెంది ఉంటుందని భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం జీజీహెచ్ మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మేకపాటితో ఆనం భేటీ

- కలిసి నడవాలని విన్నపం



మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని కలిసిన ఆనం రామనారాయణరెడ్డి

మర్రిపాడు, మార్చి 12: మండలంలోని బ్రాహ్మణపల్లిలో ఉన్న మేకపాటి నివాసంలో మంగళవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఆయన సతీమణి శాంతికుమారిలను మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కలుసుకున్నారు. భవిష్యత్ రాజకీయాల్లో కలిసి నడవాలని తాను చంద్రశేఖర్‌రెడ్డిని కోరానని ఆనం తెలిపారు. తప్పులు ఎత్తిచూపినందుకు తమను వైసీపీ నుంచి బయటకు పంపారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడని జగన్ దగ్గరకు వెళ్తే కనీసం ఆయనలో ఒక్క శాతం కూడా తండ్రి గుణాలు లేవన్నారు. జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. తన జీవితంలో ఇక అధికారాన్ని అనుభవించాలని లేదని, కానీ తనకు శక్తిసామర్థ్యాలు ఉన్నంతవరకు, మెట్ట ప్రాంత అభివృద్ధిపై దృష్టి పెడతానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆనం అభిమానులు పాల్గొన్నారు.

డీలరుపై కేసు నమోదు



రేషన్ షాపును తనిఖీ చేస్తున్న అధికారులు

వరికుంటపాడు, మార్చి 12: మండలంలోని తూర్పుబోయమడగల రేషన్‌షాపును మంగళవారం నెల్లూరు డివిజన్ పౌరసరఫరాల శాఖ సహాయ అధికారి డీ. అంకయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామానికి చెందిన షాపు నం-18లో తనిఖీలు చేపట్టిన ఆయన నిల్వ ఉండాల్సిన మూడు వేల కిలోల బియ్యం తేడా ఉన్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో మిగిలిన బియ్యాన్ని సీజ్ చేసి వీఆర్వో కేశవమూర్తికి అప్పగించారు. అలాగే డీలరు మాగంటి తిరుపతయ్యపై 6(ఏ) కేసు నమోదు చేశారు. ఇటీవల పాఠశాలలకు చెందిన బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయలేదని ఆరోపణల నేపథ్యంలో తనిఖీలు చేపట్టినట్లు తెలిసింది. ఆయన వెంట డీటీ చెంచయ్య, ఆర్ఐ సాయికిరణ్ తదితరులు ఉన్నారు.

ఎన్నికల వేళ గుర్తొస్తున్న ప్రజా సమస్యలు

- వెంగాయిగారిపాలెంలో హడావిడిగా గ్రావెల్ రోడ్లు



వెంగాయగారిపాలెంలో వైసీపీ నేతలు హడావుడిగా వేస్తున్న మట్టి రోడ్డు

కావలి, మార్చి 12: ఎన్నికల వేళ అధికారపార్టీ నాయకులకు ప్రజా సమస్యలు గుర్తొస్తున్నాయి. కావలి పట్టణం వెంగాయగారిపాలెంలో హడావుడిగా రాత్రికి రాత్రి గ్రావెల్ తోలి రోడ్లు వేస్తున్నారు. ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వెళ్లితే వారు మా కాలనీలకు ఏమి చేసారని ప్రశ్నిస్తారని ఎన్నికల ముందు ఈ పనులు చేస్తున్నారు. త్వరలో ఎన్నికల కోడ్ వచ్చే అవకాశాలు ఉండడంతో ఆ తర్వాత అభివృద్ధి పనులు చేపడితే కోడ్ అభ్యంతరం వస్తుందని నేతలు ముందుగానే పరుగులు తీస్తున్నారు. వాస్తవంగా ప్రతి చోట రోడ్డు కన్నా ముందు డ్రైనేజీ నిర్మించాలి. అయితే డ్రైనేజీ నిర్మాణం వదిలి ఇక్కడ హడావుడిగా రోడ్లపై గ్రావెల్ తోలి జేసీబీలతో చదును చేస్తున్నారు. అయితే వర్షం పడితే తమ ఇళ్లలో నీరు ఎలా బయటకు పోవాలని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నికలలో లోపు వర్షాలు రావన్న నమ్మకంతో ముందుగా రోడ్డు వేస్తే తాము ఏదో చేశామని చెప్పుకునేందుకు వైసీపీ నేతలు పరుగులు తీస్తుండగా వారికి అధికారులు వంత పాడుతున్నారు.

108 ఆరోగ్యమిత్రల నియామకానికి ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూ చేస్తున్న వైద్యాధికారులు

నెల్లూరు (వైద్యం), మార్చి 12 : జిల్లాలోని నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఆరోగ్యమిత్రల నియామకానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మంగళవారం ఇంటర్వ్యూలు జరిగాయి. డీఎంహెచ్‌వో డాక్టర్ పెంచలయ్య, డీసీహెచ్ఎస్ డాక్టర్ రమేష్‌నాథ్, ఆరోగ్యశ్రీ విభాగం జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొని అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. మొత్తం 18 ఖాళీలకు 54 మంది దరఖాస్తు చేసుకున్నారు. రిజర్వేషన్ ప్రాతిపదికన జరిగిన ఇంటర్వ్యూలలో సర్టిఫికెట్లను పరిశీలించి అర్హులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఆరోగ్యమిత్రల ఎంపికలో పారదర్శకత పాటించామని చెప్పారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్, డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్‌లో భారీ కుంభకోణం

- ఒకే పనికి మూడు సార్లు బిల్లులు స్వాహా
- మాజీ మంత్రి సోమిరెడ్డి



మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నెల్లూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖలో భారీ అవినీతి జరిగిందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే సుమారు రూ.300 కోట్ల కుంభకోణం జరిగిందని చెప్పారు. ఒకే పనికి రెండు, మూడు సార్లు బిల్లులు చేసి స్వాహా చేశారని ఆధారాలతో సహా బయటపెట్టారు. మంగళవారం నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్‌లో సోమిరెడ్డి విలేకరులతో మాట్లాడారు. ఇరిగేషన్ సెంట్రల్ డివిజన్ పరిధిలో పనులు చేయకుం డానే బిల్లులు డ్రా చేసిన వివరాలు జీఎస్టీ పోర్టల్‌లో కనిపిస్తున్నాయని చెప్పారు. ఈదగాలి హెడ్ రెగ్యులేటర్‌ను ఓఅండ్‌ఎం కింద 2019లో రూ.9 లక్షలతో బాగుచేశారని, అదే వర్కును 2021లో ఎఫ్‌డీఆర్ కింద రూ.9.50 లక్షలతో చేసినట్లుగా బిల్లులు డ్రా చేశారు. ఈ వర్కునే నీరు-చెట్టు కింద తమ ప్రభుత్వంలో రూ.9 లక్షలతో చేసినట్లు గుర్తు చేశారు. ముత్తుకూరు గేట్ వర్కు షాపు వద్ద 2017లో నీరు-చెట్టు కింద రూ.9.50 లక్షలతో షట్టర్లు ఏర్పాటు చేస్తే, అదే పని పేరుతో 2021లో రూ.9.50 లక్షలు డ్రా చేసి తినేశారని వివరించారు. షట్టర్ల ఏర్పాటుకు రూ.9 కోట్లతో శ్రీధర్ ఇంజనీరింగ్ కంపెనీకి నామినేషన్ విధానంలో పనులు అప్పగించారని తెలిపారు. ఒక్క షట్టర్ ఏర్పాటు చేయకుండా ఆ రూ.9 కోట్లను స్వాహా చేశారని ఆరోపించారు. కోడూరు సిస్టమ్‌లో 19 పనులు, కృష్ణపట్నం కాలువ కింద 21 పనులు, వల్లూరు కాలువ కింద 14 పనులు, సర్వేపల్లి కాలువ కింద 7 పనులు, సర్వేపల్లి రిజర్వాయర్ కింద 21 పనులు, కనుపూరు కాలువ కింద 16 పనులు, కొమ్మలపూడి బ్రాంచ్ కెనాల్ కింద 18 పనులు చేయకుండా చేసినట్లుగా చూపించి బిల్లులు డ్రా చేసి భారీ కుంభకోణానికి పాల్పడ్డారని సోమిరెడ్డి వివరించారు. కొమ్మరపూడి-ముద్దమూడి కాలువ హద్దుకు రాళ్లనాటి ట్రెంచ్ ఏర్పాటు చేసినట్లు చూపి నిరంజన్‌రెడ్డి పేరుతో రూ.90 లక్షలు డ్రా చేశారని ఆధారాలు చూపించారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బినామీలైన శ్రీధర్ ఇంజనీరింగ్ కంపెనీ, నిరంజన్‌రెడ్డి పేరుతో భారీగా బిల్లులు డ్రా చేసి స్వాహా చేశారని ఆరోపించారు. కాకాణి నేతృత్వంలో జరిగిన అక్రమాలకు ఇరిగేషన్ శాఖ అధికారులు అడ్డగోలుగా సహకరించారని దుయ్యబట్టారు. ఈ కుంభకోణాన్ని ఆధారాలతో సహా రైతులు నెల రోజుల క్రితం ముఖ్యమంత్రి నుంచి కలెక్టర్ వరకు అందరికీ ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదని సోమిరెడ్డి చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమార్కులందరిని ఊచలు లెక్కపెట్టిస్తామని ఆయన హెచ్చరించారు.

బిట్రగుంట రైల్వే స్టేషన్లో 'ఓఎస్ ఓపీ' ప్రారంభం



కొత్తగా ఏర్పాటు చేసిన స్టాల్‌లో చేతి సంచి కొనుగోలు చేస్తున్న రాజ్యలక్ష్మి

బిట్రగుంట, మార్చి 12: బిట్రగుంట రైల్వే స్టేషన్లో వన్ స్టేషన్, వన్ ప్రొడక్ట్ (ఓఎస్ ఓపీ) కార్యక్రమాన్ని మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని రైల్వే ఏడీ ఈఎన్ రాజేంద్రప్రసాద్‌తో కలసి బీజేపీ నేతలు ఆవిష్కరించారు. స్టేషన్లో ఏర్పాటు చేసిన స్టాల్లో మండల బీజేపీ మహిళా అధ్యక్షురాలు ఎస్.రాజ్యలక్ష్మి, తదితరులు హ్యాండ్ బ్యాగ్‌లు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మోదీ పాలనలో రైల్వే శాఖ మరింత అభివృద్ధి చెందిందన్నారు. ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి కార్యక్రమం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పిస్తున్నారని తెలిపారు. విజయవాడ డివిజనల్ పరిధిలో 16 రైల్వే స్టేషన్లో స్టాల్స్ ఏర్పాటు ఒకేసారి ప్రారంభించడం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. బిట్రగుంట రైల్వే అభివృద్ధి విషయాన్ని ఢిల్లీలో ప్రభుత్వ పెద్దలకు రాష్ట్ర బీజేపీ నేతలు వివరించారని, మోదీ పాలనలోనే బిట్రగుంటకు పూర్వ వైభవం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్ మురళీధర్, డిప్యూటీ స్టేషన్ మాస్టర్ మోహన్‌రావు, ఐవోడబ్ల్యూ రాజేష్, ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్ నాజర్, ఓఎస్ గోవిందరాజు, ఎస్ఎస్‌టీ పవన్‌కుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు యాదవ్, కమల, మాధవి, ప్రసన్న, సీవీ సత్యం తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి ఆర్టీసీ కండక్టర్ మృతి

నెల్లూరు(క్రైం), మార్చి 12: రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ కండక్టర్ మృతి చెందాడు. నెల్లూరు సౌత్ ట్రాఫిక్ పోలీసుల సమాచారం మేరకు... పొదలకూరులో ఏ హరిబాబు(47), మేరీ దంపతులు నివసిస్తున్నారు. వారికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. హరిబాబు ఆర్టీసీ కండెక్టర్‌గా పనిచేస్తూ మూడు నెలలుగా మెడికల్ లీవ్‌లో ఉన్నాడు. ఈ నెల 11వ తేదీ సోమవారం నెల్లూరుకు వచ్చాడు. పనులు ముగించుకుని అర్ధరాత్రి బైక్‌పై ఇంటికి వెళుతుండగా డైకాస్‌రోడ్డు దాటిన తర్వాత వాహనం అదుపుతప్పి కింద పడ్డాడు. దీంతో ఆయన తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న సౌత్‌ట్రాఫిక్ ఎస్ఐ రాజేష్ ఘటనా స్థలాన్ని పరిశీలించి హరిబాబు కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించారు. హరిబాబు కుమారుడు ప్రణీత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మంగళవారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి : డీఎస్పీ



కావలి రూరల్ : కేంద్ర బలగాలు, పోలీసు సిబ్బందితో కవాతు నిర్వహిస్తున్న డీఎస్పీ, సీఐలు



ఆత్మకూరు : కేంద్ర బలగాలతో కలసి ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న సీఐ, ఎస్ఐలు

కావలి రూరల్, మార్చి 12: సాధారణ ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అందరూ సహకరించాలని డీఎస్పీ వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం కావలి పట్టణంలోని బృందావన కాలనీ నుంచి భాష్యం స్కూల్ వరకు కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు లేకుండా సమస్యాత్మక గ్రామాలు, ప్రాంతాలను గుర్తించి పటిష్టచర్యలు తీసుకుంటున్నామన్నారు. బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ నిర్మల్ కుమార్ వర్మ ఆదేశానుసారం బీఎస్ఎఫ్ సీఐ కె.చోపి నేతృత్వంలో 402 బెటాలియన్, ఎఫ్ కంపెనీ-19కి చెందిన 100 మంది సిబ్బంది స్థానిక పోలీసులు పట్టణంలో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1వ పట్టణ, రెండవ పట్టణ, రూరల్, సర్కిల్ సీఐలు రాజేష్, కొండవీటి శ్రీనివాసరావు, కాటూరి శ్రీనివాసరావు, నాగభూషణం, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఆత్మకూరు : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు సీఐ జీ వేణు తెలిపారు. మంగళవారం పట్టణ పురవీధుల్లో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

పేదల బతుకులు మార్చడమే ధ్యేయం : కాకర్ల

ఉదయగిరి రూరల్, మార్చి 12: ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి పేదల బతుకులు మార్చేడమే ధ్యేయమని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గంగిరెడ్డిపల్లిలో ఏఎంసీ మాజీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కాకర్ల సురేష్, అతడి సోదరుడు సునీల్‌ను మన్నేటి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాకర్ల మాట్లాడుతూ నియోజకవర్గంలో తాగు, సాగునీటి కష్టాలు తీర్చడంతోపాటు వలసల నివారణకు, పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానన్నారు. ఈనెల 14న సీతారామపురం మండలం చిన్నాగంపల్లి నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. కాగా దుర్గంపల్లికి చెందిన రమణయ్య అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆయన కుటుంబ సభ్యులకు రూ.10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, ఓబులరెడ్డి, నరసింహ, గూడూరు వెంకటేశ్వరరావు, ఆనందరావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



ఉదయగిరి : కాకర్ల సురేష్‌ను సన్మానిస్తున్న మన్నేటి వెంకటరెడ్డి

టీడీపీ ఆత్మీయ సమావేశం

వింజమూరు, మార్చి 12 : పట్టణంలోని ఎస్వీ కళ్యాణ మండపంలో టీడీపీ ఆత్మీయ సమావేశాన్ని మండల అధ్యక్షుడు గొంగటి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలు, నాయకుల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాబోవు ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా కృషి చేసి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా టీడీపీ నాయకులు దంతులూరు వెంకటేశ్వరరావు, చల్లా వెంకటేశ్వర్లు, గూడా నర్సారెడ్డి, బయ్యపురెడ్డి రామకోటారెడ్డి, కేశవరెడ్డి, వేణుగోపాల్, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఏఎస్‌పేట,మార్చి12: స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయంలో 2024-25 సంవత్సరానికి 6వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థి ఆధార్, కుటుంబ సభ్యుల ఆధార్, కుల,ఆదాయ సర్టిఫికెట్‌లు, రేషన్‌కార్డు, ఫొటోలు జతచేయాలని ఆమె తెలిపారు. పూర్తి వివరాలకు 85004 80455 నంబరును సంప్రదించాలని కోరారు.

లక్ష్యాలను అధిగమించాలి

ఉదయగిరి రూరల్, మార్చి 12: ఆశ, వైద్యఆరోగ్య సిబ్బందికి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని మండల వైద్యాధికారిణి శివకల్పన పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పాత సీహెచ్‌సీలో ఆశ డే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో శివకుమారి, హెచ్‌ఈ వెంకటసుబ్బయ్య, సూపర్‌వైజర్లు చెన్నయ్య, అంకమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ఉదయగిరి రూరల్, మార్చి 12: పట్టణంలోని చాకలవీధికి చెందిన విశ్రాంత లైన్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మంగళవారం మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు జీ.ఓబులరెడ్డి, ఎంపీ రియాజ్, ఎంపీ సలీం, సైదాపురం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉస్తాద్‌బాబా జెండా ఉత్సవం

ఏఎస్‌పేట,మార్చి12: స్థానిక హజరత్ మీర్జా మహమ్మద్ హుసేన్ బేగ్ ఉరఫ్ ఉస్తాద్‌బాబా దర్గా జెండా ఉత్సవం సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెండాను మేళతాళలతో ఊరేగింపుగా దర్గాకు తరలించారు. అక్కడ దాన్ని ఆవిష్కరించి, ప్రార్థనల అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈనెల 23, 24, 25వ తేదీల్లో దర్గా గంధమహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), మార్చి 12: స్థానిక వైసీపీ కార్యాలయంలో మంగళవారం మండలంలోని కమ్మవారిపల్లికి చెందిన రావిళ్ల సిద్ధమ్మకు రూ.55 వేల సీఎం సహాయనిధి చెక్కును నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, సొసైటీ డైరెక్టర్ సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రావెల్ తరలింపునకు వినతి

అనంతసాగరం, మార్చి 12: కాలనీలు, ఇళ్లకు గ్రావెల్ తోలుకొనేందుకు అనుమతి ఇవ్వాలని మండల సీఐటీయూ నాయకులు అన్వర్‌బాష అధికారులను కోరారు. మంగళవారం ట్రాక్టర్ డ్రైవర్లు, ఇళ్ల లబ్ధిదారులతో కలసి తహసీల్దారు శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. ఇళ్ల బేస్‌మట్టాలకు మట్టి అవసరం కాగా, వాటి కోసం గ్రావెల్ తోలుతుంటే అధికారులు వాహనాలు ఆపుతూ అనుమతి పేరిట వేధిస్తున్నారని తెలిపారు. ఇలాగైతే ఇళ్లు ఎలా నిర్మించుకోవాలో మీరే చెప్పాలన్నారు. విషయం ఉన్నత అధికారులకు తెలిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎట్టకేలకు రోడ్లు శుభ్రం!

వరికుంటపాడు, మార్చి 12: ఏళ్ల తరబడి రోడ్ల వెంట దుమ్మూ, ధూళి పేరుకుపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, పట్టించుకోని నేషనల్ హైవే అధికారులు ఉన్నట్టుండి మంగళవారం జాతీయ రహదారిని శుభ్రం చేశారు. స్థానిక బస్టాండ్ సెంటర్ మీదుగా వెళుతున్న 565 జాతీయ రహదారిని శుభ్రం చే యించడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఉన్నతాధికా రులు ఎవరైనా వస్తున్నారా.. లేక బిల్లుల మంజూరు కోసం పాకులాడుతున్నారా? అని పలువురు గుసగుసలాడారు.



రోడ్డు ఊడ్చుతున్న పారిశుధ్య సిబ్బంది

అత్యధిక మెజార్టీతో కూటమి విజయం ఖాయం : ఆనం

ఆత్మకూరు, మార్చి 12 : సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అత్యధిక మెజార్టీతో విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని ఆత్మకూరు టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన పట్టణంలో టీడీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి భర్త అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం విలేకరుతో మాట్లాడుతూ వైసీపీ దుర్మార్గపు పాలన అంతమయ్యే రోజులు దగ్గర పడ్డాయన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లల్లో ఊపందుకుంటుందని తెలిపారు. త్వరలో నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడతామన్నారు. ముందుగా పులిమి కృష్ణారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు, ఆనం అభిమానులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం : విక్రమ్

ఆత్మకూరు, మార్చి 12 : మహిళా సాధికారత, స్వావలంబనే లక్ష్యంగా ప్రభుత్వం పొదుపు మహిళలకు పలు పథకాలను అందుబాటులోకి తెచ్చిందని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం వైఎస్ఆర్ చేయూత నాలుగవ విడత సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 12,179 మంది లబ్ధిదారులు రూ. 2283.56 లక్షలను ఆసరా పథకం కింద ప్రయోజనం పొందడం హర్షదాయకమన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు చెందిన పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, పొదుపు మహిళలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పొదుపు మహిళలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

● **అభివృద్ధి పనుల ప్రారంభం**

చేజర్ల : మంగళవారం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మండలంలోని వావిలేరు, ఫైపాటివారికండ్రిక, దొరవుపాడు గ్రామాల్లో పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. అనంతరం గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు రాంబాబు, వెంకటరత్నం, వెంకటేశ్వర్లురెడ్డి, ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జడ్పీటీసీ పీర్ల పార్థసారధి, సొసైటీ చైర్మన్ వీరరాఘవరెడ్డి పాల్గొన్నారు

సెక్టార్ అధికారులకు శిక్షణ

ఉదయగిరి రూరల్, మార్చి 12: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం ఎన్నికల సెక్టార్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎన్నికల సహాయ అధికారి నెహ్రూబాబు, మాస్టర్ ట్రైనర్ సమీవుల్లాలు ఈవీఎం పనితీరుపై సూచనలిచ్చారు. అనంతరం చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు వేయడం మన హక్కు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు

రూ. 21 లక్షలతో జలజీవన్ మిషన్ పనులు

సంగం, మార్చి 12: సంగం ఆనకట్ట వద్ద ఉన్న దళితవాడలో రూ. 21లక్షలతో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా పైపులైన్ల పనులు చేపట్టారు. కాలనీలో సుమారు 120 కుటుంబాలున్నాయి. కాలనీ ప్రజలందరికి ఇంటింటా కుళాయి ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేసేందుకు రూ. 21 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ కాలనీ దక్షిణవైపు ప్రత్యేక బోరు వేసి, దాని ద్వారా ఇంటింటికి పైపులైన్లతో కుళాయిలకు నీటిని సరఫరా చేయనున్నారు.



జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా నిర్మిస్తున్న పైపులైను

మొక్కుబడిగా లింగసముద్రం మండల సమావేశం

లింగసముద్రం, మార్చి 12 : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ పెన్నా కృష్ణయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా జరిగింది. మాలకొండరాయునిపాలెం పంచాయతీలోని ముక్తేశ్వరంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయుడిని నియమించాలని ఆ గ్రామ ఎంపీటీసీ కోరారు. ఆర్ఆర్ పాలెంలో పగిలిన మంచినీటి పైపును మరమ్మతులు చేయించాలని సర్పంచు చింతగుంపల అంజమ్మ కోరారు. చినపవనిలో జగనన్న లేఅవుట్‌లో కూడా జలజీవన్ మిషన్ ద్వారా పైపులైన్ వేయించాలని సర్పంచు దామా సీతారామయ్య కోరారు. ఈ సమావేశానికి కొందరు అధికారులు హాజరు కాకపోవడం పట్ల సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నళినీ పద్మ, ఎంపీడీవో యు శేషుబాబు, తదితరులు పాల్గొన్నారు.

బహుజనులంతా ఐకమత్యంతో పోరాడాలి

లింగసముద్రం, మార్చి 12 : ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీలపై జరుగుతున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక కుట్రలను, ఐకమత్యంతో ఎదుర్కోవాలని భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం వెంకట్రావు, మాజీ ఎంపీపీ పీ బాలకోటయ్య తెలిపారు. మంగళవారం స్థానిక ఓ సినిమా హాలులో సామాజిక న్యాయ పోరాట సమితి ఆధ్వర్యంలో జడ నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసరాల పంపిణీ

కందుకూరు, మార్చి 12: ఐఎఫ్‌సీ ఫౌండేషన్ సంస్థ అధ్యక్షుడు షాజిద్, కార్యదర్శి షంషీర్‌ల ఆధ్వర్యంలో వైసీపీ మహిళా నాయకురాలు సంధ్యారాణి సహకారంతో మంగళవారం పట్టణంలోని నిరుపేద కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. హఫీజ్, అయూబ్‌ఖాన్ పఠాన్, షంషుద్దీన్ పాల్గొన్నారు.

ప్రధాన రోడ్లపై పశువుల సంచారం

● **వాహన రాకపోకలకు ఇబ్బందులు**

సీతారామపురం, మార్చి 12 : ప్రతినిత్యం వివిధ పనుల కోసం చుట్టు పక్కల గ్రామాల నుంచి మండల కేంద్రమైన సీతారామపురానికి ప్రజలు వస్తుంటారు. దీంతో బస్టాండ్, మెయిన్ బజారు రద్దీగా ఉంటాయి. ఈ సెంటర్లతోపాటు ప్రధాన కూడళ్లలో పశువుల సంచారంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. వ్యాపారులు, కొనుగోలుదారుల చేతుల్లోని కూరగాయలను పశువులు తినేస్తున్నాయి. అంతేకాక కొన్నిచోట్ల ఇళ్లల్లో కూడా చొరబడుతున్నాయి. వాటి యజమానులు పాలిచ్చే సమయానికి ఇంటికి తోలుకెళ్లి తర్వాత బహిరంగ ప్రదేశాల్లో విడిచి పెట్టేస్తున్నారు. వీటి సంచారంతో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.



రోడ్డుపై సంచరిస్తున్న ఆవులు

విద్యుత్ చౌర్యంపై విజిలెన్స్ అధికారుల దాడులు

● **కరెంట్ అక్రమ వినియోగంపై రూ.3.80 లక్షల జరిమానా**

లింగసముద్రం, మార్చి 12 : మండలంలో అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న వారిపై విజిలెన్స్ అధికారులు, సిబ్బంది మంగళవారం దాడులు చేశారు. విజిలెన్స్ ఈఈ కట్టా వెంకటేశ్వర్లు, కందుకూరు డివిజన్ ఈఈ వీరయ్యల నేతృత్వంలో సుమారు 80 మంది అధికారులు, సిబ్బంది 36 టీములుగా ఏర్పడి మండలంలోని లింగసముద్రం, వీఆర్ కోట, చినపవని, పెదపవని, మొగలిచెర్ల, అన్నెబోయినపల్లి, అంగిరేకులపాడు, ఆర్ఆర్ పాలెం, నారసింహాపురం తదితర గ్రామాల్లో 3,100 సర్వీసులను తనిఖీ చేశారు. వీరిలో 65 సర్వీసుల వారు విద్యుత్‌ను అక్రమంగా వినియోగిస్తున్నట్టు గుర్తించారు. వారికి రూ.3.80 లక్షలు జరిమానా విధించారు. మీటరు లేకుండా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 12 మందికి రూ.40,500, మీటరు ఉండి చౌర్యానికి పాల్పడుతున్న 9 మందికి రూ.1,37,500, అదనపు లోడు వినియోగిస్తున్న 39 మందికి రూ.1.70.000లు, తప్పుడు క్యాటగిరి కింద చౌర్యం చేస్తున్న 5 మందికి రూ.32,000 జరిమానా విధించారు. విజిలెన్స్ ఈఈ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని, ఇలాంటి వారిపై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు రూరల్ డీఈ ఆర్ విజయ్‌బాబు, మండల ఏఈ షేక్ ఫిరోజ్, పలువురు ఏడీలు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విజిలెన్స్ ఈఈ కట్టా వెంకటేశ్వర్లు

కావలి అభివృద్ధికి ఒక్క అవకాశం ఇవ్వండి : కావ్య

కావలి, మార్చి 12: టీడీపీకి ఓటు వేసి కావలి అభివృద్ధికి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి కోరారు. టీడీపీ, జనసేన క్యాడర్‌తో కలిసి మంగళవారం కావలి ట్రంకు రోడులోని వాయునందన ప్రెస్‌వీధి నుంచి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. రోడ్డు మార్జిన్ వ్యాపారులు తమ బాధలు వివరించారు. ఆటోవాలాలు తమకు రూ.10 వేలు సాయమని చెప్పి ట్రాఫిక్ జరిమానాలు రెట్టింపు విధించి తమ సంపాదన అంతా లాగేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలకు సంబంధించిన మేనిఫెస్టోను, కావలిలో తనను గెలిపిస్తే కావలి నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించిన తన సొంత మేనిఫెస్టోతో కూడిన కరపత్రాలను వ్యాపారవర్గాలకు అందచేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఓటు వేసి రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న కావ్య

నాంచారమ్మ కాలనీలో ఇంటూరి ఇంటింటి ప్రచారం

కందుకూరు, మార్చి 12: పట్టణంలోని 30వ వార్డు నాంచారమ్మ కాలనీలో మంగళవారం తెలుగుదేశం పార్టీ శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరు ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఇంటింటికీ వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. రానున్నరోజుల్లో అందరి ఆకాంక్షలకు అనుగుణంగానే టీడీపీ ప్రభుత్వం పనిచేయనున్నదని, కందుకూరులో టీడీపీ విజయ పతాకం ఎగిరేలా ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దామా మల్లేశ్వరరావు, ముచ్చు శ్రీను, పసుపులేటి రమణయ్య, నరేష్, భోగిశెట్టి మహేష్, పవన్, శ్రీను, సుబ్బారావు, కొండయ్య, వెంకటరమణయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

● **ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి**

లింగసముద్రం, మార్చి 12 : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి చెప్పారు. మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఆవరణలో జరిగిన చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 1907 మంది పొదుపు మహిళలకు సంబంధించి రూ.3,57,56,000 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, ఎంపీడీవో యు శేషుబాబు, సర్పంచు పులి రాఘవులు, ఏపీఎం సింహాద్రిరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బేరి రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.



వలేటివారిపాలెం : చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

వలేటివారిపాలెం : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ చేయూత 4వ విడత 2241 మంది మహిళలకు సంబంధించి విడుదలైన రూ.4,20,18,750 చెక్కును ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఎంపీపీ పొనుగోటి మౌనిక అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఇంటూరి భారతి, తహసీల్దారు నాగమల్లేశ్వరరావు, ఎంపీడీవో రఫీక్‌అహ్మద్, ఎంఎంఎస్ అధ్యక్షురాలు ముప్పా హరిత, ఏపీఎం చినబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్ ప్రారంభం

ఉలవపాడు, మార్చి 12 : హేచరీలకు ఫీడ్, మందులు సరఫరా చేసే విర్బాక్ యానిమల్ హెల్త్ కేర్ ఇండియా ప్రాజెక్టు యాజమాన్యం కరేడు పంచాయతీ పరిధిలోని పెద్దపల్లిపాలెం మత్స్యకార గ్రామంలో ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేసింది. మంచినీటి వసతి లేని ఈ గ్రామంలో ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి సూచనల మేరకు రూ.3,34,000తో ఆర్వో ప్లాంటు నిర్మాణం చేశామని ప్రాజెక్టు మేనేజర్ ఎంవీవీ సత్యనారాయణ, బీవో నరేంద్ర చెప్పారు. మంగళవారం స్థానిక హేచరీల ప్రతినిధులతో కలిసి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించినట్లు తెలిపారు.



ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సత్యనారాయణ

ప్రధాన రహదారిపై మట్టి కట్టలు

● **ప్రమాదాల బారిన వాహనదారులు**

కలిగిరి, మార్చి 12: కలిగిరి-కొండాపురం మార్గంలో ప్రధాన రహదారిపై స్థానికంగా పొగాకు సాగు చేసే రైతులు ప్రమాదకరంగా మట్టి కట్టలు అడ్డుగా వేసి ఉండటంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహన దారులు ప్రమాదాల బారిన పడి ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. రోడ్డుకు ఒకవైపు నుంచి మరొక వైపు నీటిని తరలించేందుకు పైపు వేసి అది దెబ్బతినకుండా పొలంలోని మట్టిని ఎత్తుగా కట్ట వేయడంతో ఈ మార్గంలో ప్రయాణించే ఆటో వాలాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారే కదా అని ప్రయాణించే వారికి దగ్గరకు వచ్చే వరకు అక్కడ మట్టికట్ట ఉన్నట్లు గుర్తించలేక అకస్మాత్తుగా బ్రేకులు వేయడంతో అదుపుతప్పి పడుతున్నారు. ఈ రహదారిలో కలిగిరి నుంచి కృష్ణారెడ్డిపాలెం గ్రామం మధ్యలో ఐదు కిలోమీటర్ల నిడివిలోనే ఐదుచోట్లకు పైగా ప్రమాదకరంగా ఈ మట్టికట్టలు ఉన్నా, ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. మట్టికట్టల వలన ప్రమాదాల బారిన పడుతున్నామని అధికారులకు తెలియజేసినా వారు స్పందించకపోవడం దారుణమని వాహనదారులు పేర్కొంటున్నారు. వెంటనే వాటిని తొలగించాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

కాకర్ల విజయానికి సమష్టి కృషి

● **ముక్తకంఠంతో తీర్మానించిన టీడీపీ నేతలు**

జలదంకి, మార్చి 12: టీడీపీ ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థి కాకర్ల సురేష్ విజయానికి శక్తివంచన లేకుండా సమష్టి కృషి చేస్తామని టీడీపీ మండల నేతలు, కార్యకర్తలు, అభిమానులు ముక్తకంఠంగా చెప్పారు. మంగళవారం స్థానిక ఓ కళ్యాణ మండపంలో టీడీపీ మండల అధ్యక్షుడు పి.మధురెడ్డి ఆధ్వర్యంలో కాకర్ల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు జయచంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మాల్యాద్రియాదవ్, వినోద్‌నాయుడు, రామారావు, పెంచలయ్యనాయుడు, అప్పలయ్యనాయుడు, సుధీర్, వేణు తదితరులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావుతో 12 ఏళ్లపాటు పార్టీలో పనిచేశామని, కాకర్లను కూడా ఎమ్మెల్యేను చేస్తామని పేర్కొన్నారు.

బొల్లినేని ఆశీస్సులతో అసెంబ్లీలో అడుగుపెడతా

పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, నా సోదర సమానుడు బొల్లినేని వెంకటరామారావు ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెడతానని ఉదయగిరి అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పీమాజీ చైర్మన్ పి.చెంచలబాబుయాదవ్, కావలి అభ్యర్థికావ్య క్రిష్ణారెడ్డిల ఆశీస్సులు తనకు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకుడు వికాస్ హరికృష్ణ, కంచర్ల వినోద్‌నాయుడు, కొర్రపాటి రామారావు, కె.అప్పలయ్యనాయుడు, పచ్చా పెంచలయ్యనాయుడు, మునగాల తిరుమలరెడ్డి, ఉప్పుటూరి సుధీర్, ఏగూరి రఘు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ వ్యవస్థాపక దినోత్సవం

కావలి, మార్చి 12: వైసీపీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు మంగళవారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో జరిగాయి. పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి నారాయణ, నగళ్ల శ్రీనివాసకిరణ్, కుందుర్తి శ్రీనివాసులు, గ్రంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజశేఖర్, షాహుల్ హమీద్, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

కందుకూరు, మార్చి 12: వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆపార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ పోలీస్‌స్టేషన్ ఎదుట ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ రఫీ, ముప్పవరపు కిషోర్, గణేశం గంగిరెడ్డి, డీసీహెచ్ మాలకొండయ్య, రేణమాల అయ్యన్న, వల్లూరి కోటేశ్వరరావు, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

వలేటివారిపాలెం, మార్చి 1 : మండలంలోని జమీన్ ఉప్పలపాడులో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 6వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జె గోవర్ధిని ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్‌లో 40 సీట్లు ఉన్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న బాలికలకు రాష్ట్ర అధికారులు సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు కేజీబీవీ పాఠశాలలో సంప్రదించాలని పేర్కొన్నారు.

పోలేరమ్మకు కుంకుమార్చన



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

అల్లూరు, మార్చి 12 : అల్లూరు పట్టణ పరిధిలోని బీసీ కాలనీ వద్ద వెలసి ఉన్న పోలేరమ్మ చెట్టు వద్ద మంగళవారం సాయంత్రం విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి పొంగలి నైవేద్యం సమర్పించి కుంకుమార్చన చేశారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బోగోలులో టీడీపీ ప్రచారం ప్రారంభం

బిట్రగుంట, మార్చి 12: బోగోలు బేతనీపేటలో కావలి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డిని గెలిపించాలంటూ మండల తెలుగు తమ్ముళ్లు మంగళవారం ప్రచారం ప్రారంభించారు. మాజీ ఎంపీటీసీ ముంతాల వెంకటేశ్వర్లు, గోచిపాతల సంజయ్ ఆధ్వర్యంలో కావ్య సోదరుడు దగ్గుమాటి వేణుగోపాల్‌రెడ్డితో కలసి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందచేశారు. కాగా మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరావు, బోగోలు క్లస్టర్ ఇంచార్జి కోడూరు వెంకటేశ్వర్లురెడ్డి, మండల ప్రధానకార్యదర్శి ఎల్. సుధీర్‌బాబులు వేర్వేరు ప్రాంతాల్లో గ్రామ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు.



బేతనీపేటలో ప్రచారం ప్రారంభించిన తెలుగు తమ్ముళ్లు

అరాచకాలకు అడ్డాగా సర్వేపల్లిని మార్చిన కాకాణి

● ఈసారైనా ఆశీర్వదించండి : మాజీ మంత్రి సోమిరెడ్డి

తోటపల్లిగూడూరు, మార్చి 12: అరాచకాలకు అడ్డాగా సర్వేపల్లి నియోజకవర్గాన్ని మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి మార్చారని, మరోసారి అవకాశం ఇస్తే సర్వేపల్లిని అమ్మకానికి పెడతాడని మాజీ మంత్రి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. మండలంలోని ఈదూరు గ్రామంలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో అవకాశం ఇస్తే మీఇంటి బిడ్డలాగా పనిచేస్తానని, ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. మంత్రి కాకాణి అరాచకాలకు అనేక వర్గాల ప్రజలు బలై పోయారన్నారు. కంటైనర్ టెర్మినల్ తరలిపోతే మంత్రి, ఎమ్మెల్యే పదవి రాజీనామా చేస్తానన్న మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మండల అధ్యక్షుడు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి, బాబునాయుడు, మనోహర్‌గౌడ్, భూపేంద్ర నాయుడు, హరిచంద్రరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



తోటపల్లిగూడూరు : మహిళలతో మాట్లాడుతున్న సోమిరెడ్డి

టీడీపీలో పది కుటుంబాల చేరిక

మనుబోలు: సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసంలో మంగళవారం వైసీపీ నుంచి 10 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వీరంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ మహిళా నాయకురాలు తిరు పాలమ్మ, మధు ఆధ్వర్యంలో లింగారెడ్డి పల్లె నుంచి వైసీపీకి చెందిన 10 కుటుంబాలు టీడీపీలో చేరగా వారికి సోమిరెడ్డి కండువాలు కప్పి స్వాగ తించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి, నాయకులు పొన్నూరు రామ కృష్ణయ్య, యానాది నాయుడు, రఘు రామయ్య, రామానాయుడు, చల్లగిరి ప్రసాద్, మస్తాన్‌నాయుడు తదితరు లున్నారు.

జగన్ మాయాజాలాన్ని ప్రజలు నమ్మరు : దినేష్‌రెడ్డి

కోవూరు: ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మాయాజాలాన్ని రాష్ట్ర ప్రజలు నమ్మరని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి, మద్యాన్ని ఏరులై పారించి రాజమౌళి గ్రాఫిక్స్‌నే తలదన్నే రీతిలో సిద్ధం సభలు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కాగా, రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరులకు దినేష్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

టీడీపీ విజయం తథ్యం : కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి

కొడవలూరు : కోవూరు టీడీపీకి కంచుకోట అని, రానున్న ఎన్నికలలో విజయం తథ్యమని టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి అన్నారు. మండలంలో నార్తు రాజుపాలెం గ్రామంలో మంగళవారం టీడీపీ నియోజకవర్గ సమీక్షా సమావేశం జరిగింది. ఈసందర్భంగా అమరేంద్రరెడ్డి మాట్లాడుతూ బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని చూసి వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుందన్నారు. పోలంరెడ్డి దినేష్‌రెడ్డి నియోజకవర్గంలో ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు చెముకుల చైతన్య, కేతూ వెంకటరమణారెడ్డి, చెక్కా మదన్, వీరేంద్రచౌదరి పాల్గొన్నారు.

కల్యాణ వేంకటేశ్వరుడికి చక్రస్నానం



స్వామివారికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

బుచ్చిరెడ్డిపాళెం, మార్చి 12: స్థానిక రామకృష్ణానగర్‌లోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం స్వామివారికి ఆలయం ముందున్న కోనేరులో చక్రస్నానం ఆలయ పండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో స్వామివారికి పుష్పయాగం జరిగింది. అనంతరం ధ్వజావరోహణ, సప్తావరణం, రుత్విక్కులకు సన్మానం చేశారు. చక్రస్నానం, పుష్పయాగం కార్యక్రమాలకు గాదంశెట్టి వెంకటేశ్వర్లు, కనిగెల్పుల సురేష్‌బాబా, ఆదూరి పూర్ణచంద్రరావు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

ముగిసిన ప్రవచనాలు



డాక్టర్ గిరిజాలక్ష్మి దంపతులకు సన్మానం

నెల్లూరు (సాంస్కృతికం), మార్చి 12 : నగరంలోని పొగతోట ఆదిశంకరా ధ్యాన మందిరంలో మూడు రోజులుగా జరుగుతున్న ఆధ్యాత్మిక ప్రవచనాలు మంగళవారం ముగిశాయి. ఆదిశంకరాచార్యులు అద్వైత సిద్ధాంతాన్ని ప్రకటించడం, చంద్రశేఖర సరస్వతి కంచి పీఠాన్ని అధిరోహించిన రోజులను స్మరించుకుంటూ ప్రవచనాలు ఏర్పాటుచేశారు. సంస్కృత కళాశాల విశ్రాంత ఉపాన్యాసకురాలు కే గిరిజాలక్ష్మి వివేకా చూడామణిలోని ఆధ్యాత్మిక సారాంశాన్ని శ్రోతలకు వినిపించారు. ఈ కార్యక్రమంలో చక్రాల నాగరత్నకుమారి, సురభి మహాలక్ష్మి, పాలేటి చాయాకుమారి, సుభద్రాదేవి, ములుముడి ఉదయకుమార్‌శర్మ, చతుర్వేదుల చంద్రశేఖర్, గన్నవరం ప్రభాకర్‌శర్మ, అన్నవరం సత్యనారాయణ, ధ్యాన మందిరం మేనేజరు చక్రాల వెంకట లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ కే గిరిజాలక్ష్మి దంపతులను సత్కరించారు.

సైన్స్ ఒలంపియాడ్‌లో అదానీ విద్యార్థుల ప్రతిభ



బంగారు పతకాలు సాధించిన అదానీ విద్యార్థులు

ముత్తుకూరు, మార్చి 12 : సైన్స్ ఒలింపియాడ్ జాతీయ, అంతర్జాతీయ పరీక్షలలో అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారని ప్రిన్సిపాల్ సత్యనారాయణ సిరియాల తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడు తూ ఈ విద్యా సంవత్సరంలో నిర్వహించిన నేషనల్ సైన్స్ ఒలింపియాడ్‌లో 48 మంది విద్యార్థులు బంగారు పతకాలను సాధించగా 22 మంది సెకండ్ లెవల్ ఎగ్జామ్స్‌కి, ఇంటర్నేషనల్ మాథ్స్ ఒలింపియాడ్‌లో 23 మంది విద్యార్థులకు బంగారు పతకాలు రాగా 8 మంది సెకండ్ లెవల్ ఎగ్జామ్స్‌కి, ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్‌లో 22 మందికి బంగారు పతకాలు రాగా 11 మంది విద్యార్థులు సెకండ్ లెవల్ ఎగ్జామ్స్‌కి అర్హత పొందారన్నారు. అలాగే ఇంటర్నేషనల్ జనరల్ నాలెడ్జ్ ఒలింపియాడ్‌లో 12 మంది విద్యార్థులు, నేషనల్ సైబర్ ఒలింపియాడ్‌లో 8 మంది విద్యార్థులు బంగారు పతకాలను సాధించారన్నారు. మొత్తం 113 మంది విద్యార్థులు బంగారు పతకాలను సాధించారని తెలియజేశారు. తమ స్కూల్ నుంచి 41 మంది విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ ఒలింపియాడ్ సెకండ్ లెవల్‌కి సెలెక్ట్ అయ్యారన్నారు.

సైన్స్ ఎక్స్‌పోలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు



ప్రశంసా పత్రాలతో బెజవాడ బుజ్జమ్మ బాలికోన్నత పాఠశాల బాలికలు

బుచ్చిరెడ్డిపాళెం, మార్చి 12: జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం సందర్భంగా బుచ్చి పెద్దూరులోని బెజవాడ బుజ్జమ్మ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటుచేసిన సైన్స్ ఎక్స్‌పోలో ప్రతిభ కనబరచిన విద్యార్థినులకు 'క్రియ' ప్రశంసాపత్రాలు అందజేసినట్టు స్కూలు హెచ్‌ఎం సుజాత తెలిపారు. సైన్సు ప్రదర్శనలో వివిధ ప్రాజెక్టుల రూపకల్పనలో భాగస్వాములైన 60మంది బాలికలకు ప్రశంసా పత్రాలు, అత్యంత ప్రతిభ కనబరచిన తేజస్విని, దివ్యశ్రీ, సంజనలకు మెడల్స్ పంపిణీచేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్సు సభ్యులు గండికోట సుధీర్‌కుమార్, సైన్స్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నేడు మంత్రి కాకాణి రాక

మనుబోలు, మార్చి 12 : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బుధవారం మండలంలోని మడమనూరు గ్రామానికి రానున్నారు. గ్రామంలో చేనేతలకు మగ్గాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని మంత్రి కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.

బహిరంగ ప్రకటన

ఐదుమూలమూరా నా క్లయింట్ Ms. Shriram Finance Ltd., Nellore-1 [illegible]

SCHEDULE

[illegible]

Perepi Venugopal, B.Com., B.L., Advocate, Tekkemitta, Nellore. Cell: 8374259528

భద్రతా ప్రమాణాలు తప్పక పాటించాలి

ముత్తుకూరు, మార్చి 12: భద్రతా ప్రమాణాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జీజేరావు పేర్కొన్నారు. అదాని కృష్ణపట్నం పోర్టులో మంగళవారం నిర్వహించిన 53వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికులు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలను పాటించాలని, భద్రతపైనే జీవితం ఆధారపడి ఉంటుందని తెలిపారు. జాతీయ భద్రతా అంశాలపై పలు రకాల పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి సర్టిఫికెట్స్, ప్రోత్సహకాలను అందించారు. ఈ కార్యక్రమంలో సీఓఓ రాజన్‌బాబు, అడ్మిన్ హెడ్ గణేష్‌శర్మ, కార్పొరేట్ అఫైర్స్ హెడ్ రామకృష్ణ, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, తదితరులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందజేస్తున్న సీఈవో

In the Court of the I Addl. District Judge :: Nellore
E.P.No. 989/2019
O.S.No. 180/2016

Thota Ramanaiah ...DHR
Vs.
Anala Padma ...JDR

వేలం ప్రకటన పై నెంబరున డిక్రీ హోల్డరు డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు జె.డి.ఆర్. తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తేది:01-04-2024**న ఉదయం 10.30 గంటల లోపల బహిరంగ వేలం పాటలో పాల్గొనవచ్చును.

SCHEDULE

Item No.1: Nellore District - Sub Registration, Nellore Municipal Corporation, Nellore City, Nawabpeta, Gandla Street, North row, Ward No. 2, Door No. (Old) 275, New No 337 in an extent of 13 ankanams 4 1/2 feet of site here in 9 ankanams of ACC roofed house Assessment No. 948. Bounded by: **East :** Sanduveedhi, **South:** Raja Veedhi, **West:** Anala Padma own house his house of between 2 1/2 Feets with passage 45 feets. Thereafter this own house compund wall 16 feets. Own house of letrinewall 6 feets. North: Sandhu Veedhi. Within above said boundaries an extent of 13 Ankanams 4 1/2 Ankanams feets site 9 Ankanams ACC roofed house
DHR Value Rs. 6,00,000/- Amin Value Rs. 20,00,000/-
Item No.2 : Nellore District Muthukuru Sub Registration, Muthukuru Mandalam, Musunuruvari palem Panchayat, Pynampuram hamlet, Kothapalem Village, Wet land belonging to the defendant.

S.No.	Patta No.	Survey No.	Extent	Remarks
1.	06	89/A Ac.	1-70 cents in	which of defendant

said the items are bounded by: **East :** Land of belong to Nellore Narasimham, **South**: Land of Anala Veeraswamy Chadalavada kannaiah, Nunna Sugunamma garla lands, **West:** Yerabolu Kotaiah, Yarabolu Rajaiah lands, **North:** Yarabolu Kotaiah, Yarabolu Rajaiah, Parvathareddy Ramana Reddy, Nellore Narasimham lands. 1st item Market Value: Rs. 19,87,865/-2nd Item Market Value : Rs 15,30,000/-
Amin Value : Rs. 17,00,000/- DHR Value : Rs. 6,80,000/-
Inperson
Sd/- Thota Ramanaiah, S/o Lakshmi Narasaiah
Jakeerhussain Nagar, Nellore City. Cell: 94403 25464

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

మనుబోలు, మార్చి 12 : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ కమిటీ కోఆప్షన్ మెంబర్ అనమాల ప్రభాకర్‌రెడ్డి కోరిక మేరకు అక్కంపేట గ్రామంలోని ఎస్ఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి దాతృత్వంతో విద్యార్థులకు పరీక్షా సామగ్రిని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా అనమాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కష్టపడి చదివి మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారికి పదివేల రుపాయల నగదు బహుమతి ఇస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే డేవిడ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చేయూత చెక్కు..



వైఎస్ఆర్ చేయూత చెక్కును పంపిణీ చేస్తున్న వైసీపీ నాయకులు

సైదాపురం, మార్చి12: మండల పరిధిలోని చాగణం గ్రామంలోని ఓ కల్యాణ మండపంలో మంగళవారం వైఎస్ఆర్ చేయూత చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం రాధ మాట్లాడుతూ నాలుగో విడత వైఎస్ఆర్ చేయూత ద్వారా మండలంలోని 2,902 మంది లబ్ధిదారులకు రూ.5,44,130ల చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీపీసీఎస్ అధ్యక్షుడు గోగినేని శివకుమార్, వైసీపీ నాయకులు మన్నారపు రవికుమార్, వరదబండి ప్రభాకర్‌రెడ్డి, నలమారు రామ్‌గోపాల్‌రెడ్డి, మాలకొండారెడ్డి, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కనుల పండువగా 'అలకలతోపు'



చప్పర ఉత్సవం

నెల్లూరు (సాంస్కృతికం), మార్చి 12 : మూలస్థానేశ్వరాలయంలో జరుగుతున్న శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో మంగళవారం రాత్రి అలకలతోపు ఉత్సవం నేత్రపర్వంగా సాగింది. ఉదయం స్వామి వారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, విశేష పూజలు, పూలంగిసేవ జరిగాయి. అనంతరం చప్పర ఉత్సవం నిర్వహించారు. భువనేశ్వరి అమ్మవారికి విశేష పూజలు, పూలంగిసేవ జరిగాయి.

బీజేపీ నేతలను కలిసిన జనసేన నాయకులు

నెల్లూరు(క్రైం), మార్చి 12: సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, బీజేపీ, తెలుగుదేశం పార్టీలు ఉమ్మడిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో మంగళవారం జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ బీజేపీ జిల్లా కార్యాలయానికి వెళ్లారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. జనసేన అధినేత పవన్‌క ల్యాణ్ నిర్ణయం ఏదైనా తమకు శిరోధార్యమని కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాకయకులు పీ సురేంద్రరెడ్డి, ఆంజనేయ రెడ్డి, ఎర్రబోలు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

విమర్శలు పట్టించుకోను : వీపీఆర్



వీపీఆర్, శ్రీధర్‌రెడ్డిలను గజమాలతో సత్కరిస్తున్న కమలాకర్‌రెడ్డి

నెల్లూరు రూరల్, మార్చి 12 : వైసీపీ నాయకులు కొందరు పక్కనోళ్లతో తనపై విమర్శలు చేయిస్తున్నా రని, అటువంటి వాటిని పట్టించుకోనని రాజ్యసభ సభ్యుడు, టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. రూరల్ మండలం కోడూరుపాడులో పార్టీ శ్రేణుల పరిచయ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. వీపీఆర్ మాట్లాడుతూ తాను మాటల కంటే చేతలతో సహాయం చేస్తూ జవాబు చెప్పే వ్యక్తిన న్నారు. తనపై విమర్శలు చేసే వారి సంగతిని పైనున్న భగవంతుడు చూసుకుంటాడని చెప్పారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వంటి ఎమ్మెల్యేని వదులుకోవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. కమలాకర్‌రెడ్డిని ఇబ్బంది పెట్టినవాళ్లకి రెండు నెలలు తరువాత జవాబు చెప్తామన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో టీడీపీ బీఫారం తీసుకుని ఆ తర్వాత వైసీపీలోకి పారిపోయిన వ్యక్తి ఆదాల ప్రభాకర్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తి ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. కోడూరుపాడులో ఇటీవల ఎవరైతే ప్లాట్ల హద్దురాళ్లను పీకేశారో వాళ్లతోనే తమ పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో వేయిస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి వైసీపీ నేత ఆనం విజయకుమార్‌రెడ్డిపై విమర్శలు గుప్పించారు. తమ అన్నదమ్ములను ఏదో చేస్తానని ప్రకటనలు చేయడం కాదని, చింతారెడ్డిపాళెంకైనావస్తానని, తేల్చుకుందామా? అంటూ సవాల్ విసిరారు. కోడూరు కమలాకర్ రెడ్డి కూడా ఆనం విజయకుమార్‌రెడ్డిపై ఘాటుగా వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మాజీ మేయర్ భానుశ్రీ, ఎన్ఎంసీ డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, నాయకులు చిరంజీవి, రాజానాయుడు, జెన్ని రమణయ్య, జలదంకి సుధాకర్ పాల్గొన్నారు.

వీపీఆర్‌తో టీడీపీ నాయకుల భేటీ

నెల్లూరు (హరనాథపురం/ వైద్యం), మార్చి 12 : తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగాలైన టీఎన్‌టీయూసీ, వైద్య విభాగం నాయకులు మంగళవారం రాజ్యసభ సభ్యుడు, టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్యాణ్, టీడీపీ బీసీ సెల్ సిటీ ఉపాధ్యక్షుడు ప్రసాద్, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు రాజేష్, ఆనందకుమార్, జయశంకర్, వైద్య విభాగం జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ సిరాజ్, కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు సుకన్య, ఖాజామొహిద్దీన్, నాయబ్ రసూల్, హరిప్రసాద్, ధనలక్ష్మి, ముజాహిద్ పాల్గొన్నారు.

● రూరల్ నియోజకవర్గ ముస్లిం నాయకులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆయన నివాసం లో మర్యాద పూర్వకంగా కలిశారు. 32వ డివిజన్‌కు చెందిన టీడీపీ నాయకుడు ఆసిఫ్ పాషా ఆధ్వర్యంలో నాయకులు వీపీఆర్‌కు మద్దతు తెలియచేశారు.

జిల్లా సమన్వయ సమితి సమావేశం

నెల్లూరు (సాంస్కృతికం), మార్చి 12 : కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా అధికారుల సమన్వయ సమితి సమావేశం జరిగింది. డీఆర్వో లవన్న అధ్యక్షత వహించారు. భవన నిర్మాణ కార్మిక చట్టం ప్రకారం వసూలు చేయాల్సిన ఒక శాతం పన్నుపై చర్చించారు. నగర పాలక సంస్థ, స్థానిక సంస్థల్లో పన్ను బకాయిలు ఉన్నాయని కార్మిక శాఖ అధికారులు డీఆర్వో దృష్టికి తీసుకువచ్చారు. అన్నింటిని కార్మిక శాఖకు వీలైనంత త్వరగా చెల్లించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో గుంటూరు జోన్ సంయుక్త కార్మిక కమిషనర్ ఎస్ శ్రీనివాస్, ఉపకమిషనర్ వెంకటేశ్వరరావు, కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

'ఎన్ఎంసీ యోజన'తో తాగునీటి పర్యవేక్షణ

నెల్లూరు(సిటీ), మార్చి 12 : నగరంలో తాగునీటి సరఫరా, వినియోగం తదితర అంశాలను పర్యవేక్షించేందుకు ఎన్ఎంసీ యోజన యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు మేయర్ స్రవంతి తెలిపారు. మంగళవారం డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్‌తో కలిసి యాప్‌ను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ నీటి వినియోగం, సరఫరా వంటి విషయాలతోపాటు స్థానిక సచివాలయాల్లో సంబంధిత కార్యదర్శులు నీటిపై పక్కా లెక్కలకు యాప్ ఉపయోగపడుతుందన్నారు. అనంతరం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించిన కమిషనర్ వికాస్ మర్మత్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

ఉద్యోగ భద్రత సర్క్యులర్‌ను అమలు చేయాలి

● ఎస్‌డబ్ల్యూఎఫ్ నిరసన

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), మార్చి 12: ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించే సర్క్యులర్‌ను విధిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నగ రంలోని ఆర్టీసీ ప్రధాన బస్టాండులో ఎస్‌డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం కార్మికులు నిరసన దీక్ష చేపట్టారు. దీక్షలను ప్రారంభించిన ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎస్‌కే జిలానీబాషా మాట్లాడు తూ కార్మికులు, సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించే సర్క్యులర్ నెంబరు 1-2019ను పక్కన పెట్టి, జీవో నెంబరు 70, 71లను అమలు చేయడం ఆపాలని డిమాండ్ చేశారు. సర్క్యులర్ నెంబరు-1ని పక్కన పెట్టడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రెండు నెలల్లో 162 మంది సస్పెండ్ అయ్యారని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 20 మందిని సస్పెండ్ చేశారన్నారు. వెంటనే సర్క్యులర్‌ను అమలు చేసి సస్పెండ్ అయిన ఉద్యోగులు, కార్మికులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్రహ్మణ్యం, సీఐటీయూ జిల్లా కార్యదర్శి అజయ్‌కు మార్, జిల్లా కార్యదర్శి ఏ క్రిష్ణయ్య పాల్గొన్నారు.

పిచ్చి మందుతో ప్రాణాలు పోతున్నాయ్!

● టీడీపీ నేత కోటంరెడ్డి



స్థానికులతో మాట్లాడుతున్న కోటంరెడ్డి

నెల్లూరు(వ్యవసాయం), మార్చి 12 : వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మద్యం ఏరులై పారుతోందని, జగన్ మనుషులు తయారు చేసిన పిచ్చి మద్యం తాగి ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని 15వ డివిజన్‌లో మంగళవారం ఆయన ఇంటింటికి తిరిగి రాబోవు ఎన్నికల్లో మాజీ మంత్రి నారాయణను గెలిపించాలని అభ్యర్థించారు. మరో 15రోజుల్లో వైసీపీ ఖాళీ అవుతుంద న్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడబోతోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు అంచూరి శ్రీనివాసులు నాయుడు, నలిశెట్టి శ్రీనివాసులు, గిద్దలూరు శ్రీని వాసులు, బూత్ కన్వీనర్లు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

35 కేజీల ప్లాస్టిక్ కవర్ల స్వాధీనం, జరిమానా

నెల్లూరు(సిటీ),మార్చి 12 : నగరంలోని పెద్దబజార్, స్టోన్‌హౌస్‌పేట ప్రాంతాల్లో అనధికారికంగా విక్రయిస్తున్న ప్లాస్టిక్ కవర్లను మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఆయా ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించి పలు దుకాణాల్లో నిల్వ ఉన్న 35 కిలోల ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. దుకా ణాల యజమానులకు రూ. 20 వేలు జరిమానా విధించి నట్లు ఎంహెచ్‌వో వెంకట రమణయ్య తెలిపారు. 130 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన కవర్ల వాడకాన్ని నిషేధించినట్లు తెలిపారు. అనంతరం మసీదుల వద్ద పారిశుధ్య ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు.

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు



టీడీపీలో చేరిన వారితో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నియో జకవర్గంలోకి వలసలు కొనసాగుతు న్నాయి. 34వ డివిజన్‌కు చెందిన వైసీపీ నేత వీరపరెడ్డి నరసింహారెడ్డి తన అనుచరులతో కలిసి మంగళవారం టీడీపీ తీర్థం పుచ్చు కున్నారు. వీరికి పార్టీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కండువాలు కప్పి స్వాగతం పలికారు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని రకాలుగా నష్టపోయిన రాష్ట్రాన్ని బాగు చేయడం ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని చెప్పారు. కష్టకాలంలో టీడీపీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయ కులు జెన్ని రమణ య్య, దొడ్డపనేని రాజా నాయుడు, మన్నెం పెంచల నాయుడు, సాబీర్‌ఖాన్ తదితరులు పాల్గొ న్నారు. కాగా, 38వ డివిజన్‌లోని బోండా శివశంకర్ గుప్తా నివాసంలో ఏర్పాటు చేసిన మహిళా రక్ష కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి పాల్గొని మహిళల ఆశీర్వాదం తీసుకున్నారు.

పెనుబర్తిలో ఆర్బీకే ప్రారంభం

నెల్లూరు రూరల్, మార్చి 12 : మండలంలోని పెనుబర్తి గ్రామంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం (ఆర్బీకే) నూతన భవనాన్ని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం రైతు భరోసా కేంద్రా లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, ఏడీ శ్రీనివాసులు, ఎంపీపీ విజయకుమార్, ఏవో నాగమోహన్, నాయకుడు వెంకటేశ్వర్లురెడ్డి పాల్గొన్నారు.

నేత్రదానం

నెల్లూరు (వైద్యం), మార్చి 12 : నగరంలోని పొదలకూరు రోడ్డు హౌసింగ్‌బోర్డ్ కాలనీకి చెందిన మలిశెట్టి విశ్వనాథరావు (75) గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. ఆయన నేత్రాలను కుటుంబ సభ్యుల కోరిక మేరకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఐ డోనేషన్ కౌన్సిలర్ బాలాజీసింగ్, ఎల్‌వీ ప్రసాద్ ఐ ఆసుపత్రి టెక్నిషీ యన్ లాలేష్ సేకరించారు.

సెక్యూరిటీ బకాయిలు చెల్లించాలి

● డీఎంఈకి వినతి



డీఎంఈకి సమస్యను వివరిస్తున్న సతీష్‌కుమార్

నెల్లూరు (వైద్యం), మార్చి 12 : ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పని చేస్తున్న తమకు వేతన బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సెక్యూరిటీ గార్డులు డీఎంఈ డాక్టర్ నరసింహ ను కోరారు. మంగళవారం జీజీహెచ్‌కు వచ్చిన ఆయనను కలిసి వినతిపత్రం ఇచ్చారు. 2019 అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలలకు సంబంధించి వేతనం చెల్లించలేదని, దీనిపై అధికా రులు, ప్రజాప్రతినిధులను ఎన్నిసార్లు కలిసినా న్యాయం జరగలేదని వాపోయారు. దీనికి డీఎంఈ స్పందిస్తూ త్వరలో వేతన బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు సతీష్‌కుమార్, సెక్యూరిటీలు శామ్యూల్, రామాంజనేయులు, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌సీ విశ్రాంత అధ్యాపకుడి మృతి

నెల్లూరు (విద్య), మార్చి 12 : నగరంలోని వీఆర్ కళాశాల విశ్రాంత అధ్యాపకుడు, గణితశాస్త్ర హెచ్‌వోడీగా చేసిన సీ సంజీవరావు(96) సోమవారం రాత్రి మృతి చెందారు. నగరంలో నివాసం ఉండే ఆయన వీఆర్ కళాశాలలోనే విద్యాభ్యాసం పూర్తిచేసి మద్రాసు ప్రెసిడెన్సీ నుంచి ఎమ్మెస్సీ మ్యాథ్స్ డిగ్రీ పొందారు. 1951లో వీఆర్ కళాశాలలో అధ్యాపకుడిగా విధుల్లో చేరారు. 1987వరకు కళాశాలతో పాటు కళారంగానికి కూడా విశేష సేవలందించారు. ఆయన పెద్ద కుమారుడు డాక్టర్ సీవీఎస్ భాస్కర్ కూడా వీఆర్ కళాశాలలో అధ్యాపకుడిగా చేరి, ప్రిన్సిపాల్‌గా ఉద్యోగ విరమణ చేశారు. సంజీవరావు మృతి చెందడంతో నగరంలోని పలువురు విద్యా ప్రముఖులు, కవులు, కళాకారులు మంగళవారం ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

కర్పూరీ ఠాకూర్ ఆదర్శనీయుడు

● విశ్రాంత డీఎస్పీ ప్రభాకర్



కర్పూరీ ఠాకూర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న తోట ప్రభాకర్ తదితరులు

నెల్లూరు(హరనాథపురం), మార్చి 12 : బిహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారని ఏసీబీ రిటైర్డు డీఎస్పీ తోట ప్రభాకర్ కొనియాడారు. కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న అవార్డు ప్రకటించినందుకు నగరంలోని టౌన్‌హాల్లో మంగళవారం రాత్రి కర్పూరీ ఠాకూర్ ఫౌండేషన్ జిల్లా చైర్మన్ రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక సభ నిర్వహించారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ జేఏసీ అధ్యక్షుడు తాడికొండ నరసింహారావు, వెనుకబడిన తరగతుల చైర్మన్ వినుకొండ సుబ్రహ్మణ్యం, ప్రముఖ డోలు విద్వాంసుడు వినుకొండ సుబ్రహ్మణ్యం, డాక్టర్ మాశిలామణి, మాల్యాద్రి, అడ్వకేట్ వేలూరు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



జిల్లా కలెక్టర్‌గా పనిచేయడం అన్నది ఐఏఎస్ కెరీర్‌లో అతి కీలకమైన కాలం. చదువుకున్న రోజులనాటి అభివృద్ధి కలలను సాకారం చేసుకునే అవకాశం. అన్ని రంగాలపై ఆధిపత్యం మాత్రమే కాదు, సమన్యాయం చేయడం కూడా అతి ముఖ్యం. అందునా ఎన్నికలను ఎదుర్కోవడం ప్రతి జిల్లా కలెక్టరుకూ ఒక సవాలు. సరిగ్గా సార్వత్రిక ఎన్నికల సమయంలోనే తిరుపతి జిల్లాకు రెండవ కలెక్టర్‌గా జి.లక్ష్మీశ బాధ్యతలు స్వీకరించారు. మారుమూల ప్రాంతపు పేదరైతు కుటుంబంలో నుంచి వచ్చిన నేపథ్యమే ఈయనకు ప్రాధాన్యాల దిశానిర్దేశం చేసింది. నలభై రోజుల పాటూ జిల్లాలోని అన్ని ప్రాంతాలనూ సందర్శించి, అవగాహన తెచ్చుకున్నాకే లక్ష్మీశ మీడియాతో మాట్లాడడానికి ముందుకు వచ్చారు. ఆంధ్రజ్యోతితో మంగళవారం ఆయన సంభాషించారు. తన అవగాహనను, అభివృద్ధి ఆలోచనలనూ పంచుకున్నారు. అందులోని ముఖ్యాంశాలు...

ఉపాధికి నిధి తిరుపతి జిల్లా

- కలెక్టర్ లక్ష్మీశ

ఉపాధి కోసం జిల్లా వైపు చూడాలి!

దేశంలోనే మరే జిల్లాలోనూ లేనన్ని ఉన్నత విద్యాసంస్థలు తిరుపతి జిల్లాలో వున్నాయి. ఐఐటీ, ఐఐఎస్ఈఆర్ వంటి జాతీయ ఉన్నత విద్యా సంస్థలు నడుస్తుండగా తాజాగా శ్రీసిటీ భాగస్వామ్యంతో సత్యవేడులో మరో ఐఐటీ మంజూరైంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలినరీ, ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజిటల్ టెక్నాలజీ వంటి సంస్థలు జిల్లాలో వున్నాయన్న సంగతి కూడా చాలామందికి తెలియదు. ఇంకా అనేక విద్యాసంస్థలకు తిరుపతి నెలవు. వీటికి తోడు రేణిగుంట వద్ద రెండు ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు, శ్రీసిటీ, మేనకూరు సెజ్‌లు, ఏపీఐఐసీ పారిశ్రామిక వాడలు అనేకం వున్నాయి. వీటిలో బహుళ జాతి కంపెనీలతో పాటు ప్రముఖ దేశీయ పరిశ్రమలున్నాయి. వీటిని ఉపయోగించుకుని ఉన్నత విద్య కోసం, ఉపాధి కోసం రాష్ట్ర యువత తిరుపతి వైపు చూసేలా కార్యక్రమాలు రూపొందించాల్సి వుంది. ఉదాహరణకు గతంలో నేను పార్వతీపురం ఐటీడీఏ పీవోగా వున్నపుడు అక్కడ నుంచీ విద్యార్థులకు శిక్షణ ఇచ్చి శ్రీసిటీలో ఉద్యోగాలకు పంపించాను. విద్యా ఉపాధి అవకాశాల కోసం యత్నించే యువతకు తిరుపతి జిల్లా గమ్యస్థానం కావాలి.

పులికాట్ దీవుల్లోని పిల్లలకు చదువు

శేషాచల, వెలిగొండ అడవులు, పులికాట్ సరస్సు, బంగాళాఖాతం తీరం, వలస పక్షులు, ఏనుగుల సంచారంతో కూడిన అభయారణ్యాలు... ఇలా జిల్లా అరుదైన పర్యావరణాన్ని కలిగివుంది. దీన్ని పరిరక్షించడానికి కృషి చేస్తా. మారుమూల ప్రాంతాలు, సముద్రతీర ప్రాంతాలు, పులికాట్‌లోని దీవులు వంటి చోట్ల పిల్లలకు ప్రాథమిక విద్యనూ, ప్రజలకు వైద్యాన్నీ అందించడంపై దృష్టి పెడతా. సాగునీటి వనరులు అందుబాటులో వున్న తూర్పు మండలాలు గోదావరి డెల్టాను తలపిస్తున్నాయి. వ్యవసాయ పథకాలు సమర్థంగా అమలుపరచడం ద్వారా ఈ ప్రాంతాల్లో రైతు కుటుంబాలకు మేలు చేసేందుకు ప్రయత్నిస్తా.

పర్యాటక జిల్లాగా అవకాశాలు

ఆధ్యాత్మిక కోణానికి మాత్రమే పరిమితమైన తిరుపతిని భిన్న కోణంలో దేశానికి చూపాల్సిన అవసరముంది. తిరుపతికి వచ్చే వారిలో 80 శాతం మంది తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరిగి వెళ్ళిపోతున్నారు. కేవలం 20 శాతం మంది మాత్రమే కాణిపాకం, శ్రీకాళహస్తి ఆలయాలకు వెళ్తున్నారు. జిల్లాలోని షార్, పులికాట్ సరస్సు, నేలపట్టు పక్షుల కేంద్రం, బంగాళాఖాతం సముద్ర తీర ప్రాంతాలు, అనేక జలపాతాలు, పారిశ్రామిక కేంద్రమైన శ్రీసిటీ, శ్రీకాళహస్తి కలంకారీ, వెంకటగిరి చేనేత, జరీ చీరలు... ఇలా భిన్న కోణాలను బయటి వారికి తెలియజేయాల్సి వుంది. ఇందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకుంటాం.

ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్‌పై దృష్టి

కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట, ఏర్పేడు, గూడూరు తదితర మండలాల నుంచీ భూ ఆక్రమణలు, ప్రభుత్వ భూముల కబ్జాలు వంటి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి. తిరుపతిలో ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ ఉందన్న సంగతి కూడా ప్రజలకు పెద్దగా తెలియడం లేదు. సెల్ కార్యకలాపాల గురించి సమీక్షించాల్సిన అవసరముంది. ఎన్నికలు ముగియగానే ఆ విభాగాన్ని బలోపేతం చేస్తాం.

ఉపాధి నిధులతో భూగర్భ జలరక్షణ

ఉపాధి హామీ పథకాన్ని చెరువులు, కుంటలు, కాలువల్లో పూడిక తీతకు, ఊట కుంటల నిర్మాణ పనులకు వినియోగించుకుంటాం. భూగర్భ జలాలను పెంచడం ద్వారా పర్యావరణం మెరుగుపడేలా చూస్తాం. అధికారుల నుంచీ అందిన ఫీడ్‌బ్యాక్ ప్రకారం ఈ వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేదని భావిస్తున్నాం. తిరుపతి, తిరుమల అవసరాలకు నీటి నిల్వలను అట్టిపెట్టుకోవడం జరుగుతోంది.

చివరి దశలో ఓటరు క్లెయిమ్‌ల పరిష్కారం

ఓటరు జాబితాలో సవరణలకు సంబంధించిన క్లెయిమ్‌ల పరిష్కారం తుది దశకు చేరుకుంది. ప్రస్తుతానికి 11 వేల క్లెయిమ్‌లు పెండింగులో వున్నాయి. 5500 క్లెయిమ్‌ల పరిష్కారానికి గడువు ఇంకా ముగియలేదు. మిగిలిన వాటికి గడువు దాటింది. అన్నింటినీ ఎన్నికల షెడ్యూలు వచ్చేలోపు పూర్తిగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఎన్నికల కమిషన్ తీసుకున్న చర్యలతో ఒక ఆధార్ కార్డు మీద ఐదుకు మించి క్లెయిమ్‌లు అప్‌లోడ్ చేసే అవకాశం లేదు. అయినప్పటికీ ఓటరు జాబితా సవరణలకు సంబంధించి క్లెయిమ్‌లను సకాలంలో పరిష్కరించడంపై ప్రధానంగా దృష్టి సారించాం.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి

వేడుకగా కొండచుట్టు



ఉత్సవర్ల వెంట భక్తజనం

● దేవతాగణాలకు ఆదిదంపతుల వీడ్కోలు ● కైలాసగిరుల చుట్టూ భక్తుల కోలాహలం

శ్రీకాళహస్తి, మార్చి 12: శ్రీకాళహస్తీశ్వరాలయ మహాశివరాత్రి ఉత్సవాల్లో మంగళవారం ఋషి రాత్రిని పురస్కరించుకొని శివపార్వతుల కొండచుట్టు వేడుకగా జరిగింది. తమ కల్యాణానికి విచ్చేసిన సకల దేవతాగణాలకు, ఋషులకు ఆదిదంపతులు వీడ్కోలుతో కృతజ్ఞతలు తెలిపారు.ఆలయంలోని అలంకార మండపంలో శ్రీకాళహస్తీశ్వరుడు, జ్ఞానప్రసూనాంబదేవి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి చప్పరాలపై గిరిప్రదక్షిణకు తీసుకెళ్లారు. భేరివారి మండపం వద్ద భేరి కులస్థులు ఇచ్చిన నాగవల్లిని అమ్మవారికి ధరింపజేశారు. అనంతరం జయరామారావు వీధి, ఎన్టీఆర్ నగర్, తెలుగు గంగ, కైలాసగిరి, రాజీవ్ నగర్ కాలనీ, పనసకోనల మీదుగా గిరిప్రదక్షిణ సాగింది. రామాపురం రిజర్వాయరు ఎదురుగా ఉన్న అంజూరు మండపం వద్ద కాసేపు విశ్రాంతి కోసం కొలువు దీర్చి పూజలు చేశారు. భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. అంజూరు మండపం నుంచి వెయ్యిలింగాలకోన, వేడాం, భైరవ ఎస్టీకాలనీ, తుఫాన్ సెంటర్ మీదుగా శుకబ్రహ్మాశ్రమ సమీపంలోని ఎదురుసేవ మండపానికి స్వామి అమ్మవార్లు సాయంత్రానికి చేరుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు భక్తిపూర్వకంగా స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను రాత్రి ముక్కంటి ఆలయానికి తీసుకు



అశ్వ,సింహవాహనాలపై ఆదిదంపతుల విహారం



ఎదురు సేవ మండపంలో హారతి

వచ్చారు. కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం శ్రీకాళహస్తీశ్వరుడు అశ్వవాహనంపై, జ్ఞానప్రసూనాంబదేవి సింహవాహనంపై అధిష్ఠించి పురవిహారం చేశారు.ఉభయదారులుగా ఎమ్మెల్యే మధుసూదన రెడ్డి, ఆయన కుటుంబం, ఆలయ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఈవో నాగేశ్వరరావు, విజయవాడ కనదుర్గమ్మ ఆలయ ఈవో రామారావు, పాలకమండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

శ్రీపాద సేవకుల మొరాయింపుతో గిరి ప్రదక్షిణ ఆలస్యం

కైలాసగిరి ప్రదక్షిణ ఊరేగింపులో శ్రీపాద సేవకులు మొరాయించడంతో ఉత్సవం రెండు గంటలు ఆలస్యంగా సాగింది. సోమవారం రాత్రి పట్టణంలో ఒకరు చనిపోవడంతో మంగళవారం ఉదయం చతుర్మాడ వీధుల సంప్రోక్షణ ఆలస్యమైంది. దాంతో కొంత ఆలస్యంగా ఆలయం నుంచి స్వామి, అమ్మవార్లు బయలుదేరారు. శ్రీ పాద సేవకుల్లోని ముగ్గురు పట్టణంలోని తెట్టు వద్ద మద్యం సీసాలు కొనుగోలు చేశారు. వాటిని తీసుకొని కైలాసగిరి ప్రదక్షిణకు ఒకే ద్విచక్ర వాహనంపై బయల్దేరారు.శీతలాంబ ఆలయం పక్కన ఉన్న తొట్టంబేడు పోలీస్ స్టేషన్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ట్రిపుల్ రైడింగ్, 7 మద్యం సీసాలతో పోలీసులకు పట్టుబడ్డారు.ఈ విషయం తెలిసి మా మనుషుల్నే పట్టుకుంటారా అంటూ గిరిప్రదక్షిణలో దేవుని మోస్తున్న శ్రీపాద సేవకులు కాసేపు మొరాయించారు. ఓ ఆలయ అధికారి, వైసీపీ నాయకుడు మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఆ తర్వాత 12 గంటలకు అంజూరు వారి మండపం వద్దకు చేరుకోవాల్సి ఉండగా 2 గంటల ఆలస్యంగా ఉత్సవర్లు అక్కడికి చేరుకున్నారు.మామూలుగా అంజూరు వారి మండపం వద్ద నుంచి శ్రీపాద సేవకులు ముందున్నవారు వెనక్కు... వెనుక వారు ముందుకు మారాల్సి ఉంటుంది. అయితే ముందున్న వారు వెనక్కు వెళ్లబోమనడంతో శ్రీపాద సేవకుల మధ్య మళ్లీ వాగ్వాదం నడిచింది. దాంతో మళ్లీ అక్కడ కాసేపు ఆలస్యం చోటు చేసుకుంది.శుక బ్రహ్మాశ్రమం సమీపంలోని ఎదురు సేవ మండపం వద్దకు 5 గంటలకు రావాల్సిన స్వామి అమ్మవారు సాయంత్రం 7:30 గంటలకు చేరుకున్నారు.

నేడు వసంతోత్సవం

మహాశివరాత్రి ఉత్సవాల్లో బుధవారం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ఉదయం వసంతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఉదయం పురవీధుల ఉత్సవం పూర్తయ్యాక ఉత్సవ మూర్తులకు తిరుమంజన గోపురం సమీపంలోని వసంత మండపానికి తీసుకెళ్లి వసంతోత్సవాలను నిర్వహించనున్నారు. సాయంత్రం ఆలయంలో శాస్త్రోక్తంగా ధ్వజావరోహణం నిర్వహించనున్నారు. రాత్రి మేరు పర్వత సింహాసనంపై స్వామి వారు, కామధేనువుపై అమ్మవారు ఆశీనులై పురవీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు.



బస్సులోపల వైసీపీ టోపీలు,ప్లాస్టిక్ బాటిళ్లు , హాన్స్ ప్యాకెట్లు, మాంసం

మద్యం గ్లాసులు, ఎముకలతో

ఆర్టీసీ బస్సులు చెక్‌పాయింట్ ఎలా దాటాయ్?

● అలిపిరి టోల్‌గేట్‌లో భద్రతా వైఫల్యాన్ని ఎత్తిచూపిన తాజా ఘటన

తిరుపతి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : పసిబిడ్డల పాల సీసాలు కూడా కొండపైకి అనుమతించరే... అలాంటిది మద్యం గ్లాసులు, ఎముకలున్న బస్సులు మాత్రం పదుల సంఖ్యలో కొండపైకి ఎలా చేరుకున్నాయి?.... వైసీపీ సిద్ధం సభకు వెళ్ళిన తిరుమల డిపో ఆర్టీసీ బస్సులు వైసీపీ టోపీలతో పాటు మద్యం గ్లాసులు, మాంసం తినగా మిగిలిన ఎముకలతో కొండపైకి చేరుకున్న ఉదంతం మీడియాలో చూసిన పలువురి నోట వినిపిస్తున్న ప్రశ్న ఇది. తిరుమల ఆర్టీసీ డిపో బస్సులైనంత మాత్రాన వాటికి అలిపిరి చెక్ పాయింట్‌లో మినహాయింపులేమీ వుండవు. ఇతర వాహనాలను తనిఖీ చేసిన రీతిలోనే సెక్యూరిటీ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశాకే కొండపైకి అనుమతించాల్సి వుంది. ఈ డిపో నుంచీ మొత్తం 40 బస్సులను సిద్ధం సభకు కేటాయించగా అవి తిరిగొచ్చాక ఒకదాన్ని కూడా అలిపిరిలో చెక్ చేయలేదని సమాచారం. పదుల సంఖ్యలో బస్సుల్లో వైసీపీ టోపీలు, మద్యం గ్లాసులు, ఖాళీ బిరియానీ ప్యాకెట్లు, బిరియానీ తినగా మిగిలిన ఎముకలు సీట్ల కింద పడి వున్నాయి. ఈ ఘటన అలిపిరి టోల్‌గేట్‌లో భద్రతా వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది.

తప్పిదం ఆర్టీసీపైకి నెట్టేసే యత్నం

తిరుమల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సుల్లో నిషేధిత, అవాంఛనీయ వస్తువులతో కొండపైకి చేరుకున్న వ్యవహారంలో తప్పిదాన్ని ఆర్టీసీ సిబ్బందిపైకి నెట్టేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ సభకు జనాన్ని తరలించే డ్యూటీ అయినా లేక కేటాయించిన రూటులో ప్రయాణీకులను తరలించే డ్యూటీ అయినా ఆర్టీసీ బస్సు డ్రైవర్, కండక్టర్లు తమకు నిర్దేశించిన విధులు మాత్రమే నిర్వర్తిస్తారు. అంతేకానీ బస్సుల శుభ్రత వారి డ్యూటీ కాదు. బస్సు గ్యారేజీకి చేరాక అక్కడి సిబ్బంది బస్సులను శుభ్రపరుస్తారు. తిరుమలకు వెళ్ళే బస్సుల్లో నిషేధిత వస్తువులు లేకుండా చూడాల్సిన బాధ్యత డ్రైవరు, కండక్టర్లపై కూడా వుంది. అయితే ఆ విషయంలో ఆ బాధ్యత వారిమీద కన్నా అలిపిరి టోల్‌గేట్ సెక్యూరిటీ సిబ్బందిపై ఎక్కువగా వుంటుంది. ఆర్టీసీ బస్సా లేక ప్రైవేటు వాహనాలా అన్నదానితో నిమిత్తం లేకుండా ప్రతి వాహనం తనిఖీ చేసి పంపాల్సిన బాధ్యత సెక్యూరిటీ సిబ్బందిది. ఆ విధుల్లో వారు ఘోరంగా విఫలమైనట్టు సోమవారం నాటి ఘటన తేటతెల్లం చేస్తోంది. టీటీడీ సెక్యూరిటీ విభాగం వైఫల్యాన్ని కప్పిపెట్టి ఆర్టీసీపరంగా విచారణకు ఆదేశించడం, ఆర్టీసీ డ్రైవర్లపై చర్యలకు ఉపక్రమించడం విమర్శలకు దారి తీస్తోంది. వైసీపీ టోపీ, మద్యం గ్లాసులు, బిరియానీ ప్యాకెట్లు, ఎముకలు వంటి నిషేధిత వస్తువులే కానీ తిరుమల భద్రతకు ప్రమాదకరమేమీ కాదు. వాటి వల్ల కొండ పవిత్రత దెబ్బతింటుందే కానీ ఎవరికీ ప్రమాదకరం కాదు. ఇదే ఆర్టీసీ బస్సుల్లో పై వస్తువులు కాకుండా ఉగ్రవాదులు పేలుడు పదార్థాలు వంటివి తరలించే వుంటే పరిస్థితి ఏమిటన్నది పలువురి ప్రశ్న. ఈ కోణంలో ఆలోచిస్తే అలిపిరి చెక్ పాయింట్ డొల్లతనం ఏమిటో జనానికి సులువుగా అర్థమవుతుంది.

చెక్ పాయింట్‌లో కొన్ని వర్గాలకు మినహాయింపు

టీటీడీ ఉద్యోగులు, తిరుమల స్థానికులు చెక్ పాయింట్‌లో కిందకు దిగకుండా బస్సుల్లోనే కూర్చుని వుంటారన్న ఆరోపణలున్నాయి. వారిలో కొందరు కొండపైకి అక్రమంగా మద్యం, మాంసం వంటివి తీసుకెళ్ళడం సర్వసాధారణమని సమాచారం. బస్సులోకి సెక్యూరిటీ సిబ్బంది ఎక్కి వీరిని ప్రశ్నిస్తే టీటీడీ ఉద్యోగులు తాము స్టాఫ్ అని ఐడీ కార్డులు చూపడం, తిరుమల స్థానికులు తాము లోకల్ అని చెప్పడంతోనే సిబ్బంది మారుమాటాడకుండా బస్సు దిగేస్తుంటారన్న విమర్శలున్నాయి. కొండపైకి మద్యం తీసుకెళ్ళే వారు అక్కడ రెట్టింపు ధరకు విక్రయిస్తున్నారని సమాచారం. అదే విధంగా కొండపై వ్యాపారులు, స్థానికుల్లో పలువురు సాయంత్రం తిరుపతికి వచ్చి మద్యం సేవించి రాత్రికి తిరిగి కొండకు వెళ్ళడానికి అలవాటు పడ్డారు. కొందరు రోజూ ఇలాచేస్తుండగా, మరికొందరు వారానికి ఒకటి రెండు సార్లు వచ్చి వెళుతుంటారు. ఇలాంటి వారు మద్యం సేవించి బస్సులు, జీపుల్లో వెళుతున్నా అలిపిరి చెక్‌పాయింట్ సిబ్బంది పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. రోజూ రాత్రి 7-10 గంటల నడుమ ఇలాంటి వారు పెద్దసంఖ్యలో తిరుమల వెళుతుంటారు. ఖరీదైన కార్లు, పలుకుబడి కలిగిన వారి వాహనాలను సెక్యూరిటీ సిబ్బంది కన్నెత్తి కూడా చూడరని, వచ్చిన వాహనాన్ని వచ్చినట్టే చెక్‌పాయింట్ దాటిస్తారన్న పేరుంది. సామాన్యుల విషయంలో పాల బాటిళ్ళు, నీళ్ళ బాటిళ్ళు కూడా అనుమతించని సిబ్బంది పలుకుబడి కలిగిన వారు హెయిర్ డ్రైయర్లు, ఐరన్ బాక్సులు వంటివి తీసుకెళుతున్నా పట్టించుకోరన్న విమర్శలున్నాయి. తాజా ఘటనతోనైనా టీటీడీ యంత్రాంగం మేలుకొని అలిపిరి టోల్‌గేట్‌లో భద్రతా వైఫల్యాన్ని సమీక్షించుకోవాల్సిన అవసరముంది. దీనికి బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా భద్రతా ప్రమాణాలు కట్టుదిట్టంగా అమలు చేయాల్సిన అవసరముంది.

చెక్ పాయింట్‌లో సామాన్య భక్తులకు చుక్కలు

అధికార ఆర్భాటం, పలుకుబడి కలిగిన వారి సంగతి పక్కన పెడితే సామాన్యులు అలిపిరి చెక్ పాయింట్ దాటాలంటే దేవుడి కంటే ముందు చుక్కలు చూస్తారన్న సామెత వుంది. కొండపైన టీటీడీ ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం విధించడంతో అలిపిరి చెక్ పాయింట్‌లో ప్లాస్టిక్ బాటిళ్ళను అనుమతించడం లేదు. బస్సుల్లో, జీపుల్లో వెళ్ళే వారు తమకు చిన్న పిల్లలున్నారని, మధ్యలో దాహమైనా, ఆకలైనా ఇబ్బంది పడతామని కాళ్ళావేళ్ళా పడినా చెక్ పాయింట్ సెక్యూరిటీ సిబ్బంది ససేమిరా అంటారని నీళ్ళ బాటిళ్ళు, పాల సీసాలను లాక్కుంటారని పెద్ద పేరుంది. కొంతమంది సామాన్య యాత్రికులు కొండపైన కాటేజీల్లో వేడి నీటితో స్నానం చేసేందుకు గీజర్లు వెంట తీసుకుపోవడం పరిపాటి. అలాంటివి కూడా సెక్యూరిటీ సిబ్బంది కఠినంగా అడ్డుకుంటుంటారు. జీపులు, కార్లు, బస్సుల్లో వచ్చే యాత్రికులు చెక్ పాయింట్‌లో ఖచ్చితంగా కిందకు దిగాల్సిందే. లగేజీ మొత్తం కిందకు దింపాల్సిందే. తమతో పాటు, లగేజీని కూడా సెక్యూరిటీ స్కాన్ చేయించుకున్నాకే చెక్ పాయింట్ దాటి తిరిగి వాహనాలు ఎక్కాల్సి వుంటుంది. యాత్రికులు దిగి లగేజీ కిందకు దింపేశాక ఖాళీ జీపులు, కార్లు, బస్సులను సెక్యూరిటీ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేయాల్సి వుంటుంది. డ్రైవర్, కండక్టర్లను కూడా చెక్ చేయాల్సి వుంటుంది. జీపులు, కార్లు, కిందకు దిగిన సామాన్య యాత్రికులను తనిఖీ చేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది బస్సుల విషయంలో నిర్లక్ష్యంగా వుంటున్నారనే ఆరోపణలున్నాయి. తిరుమల వచ్చే అద్దె వాహనాల డ్రైవర్లకు కొండపై నిబంధనలు తెలియవు.వాహనాల్లో ఇతర మతాలకు చెందిన చిన్నపాటి చిహ్నాలు, వస్తువులున్నా తెలియక టోల్ గేట్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆయా వస్తువులను, చిహ్నాలను తొలగించి కొండపైకి అనుమతించాల్సిన సిబ్బంది దానికి బదులు డ్రైవర్‌ను గంటల కొద్దీ నిర్బంధించడం,ప్రశ్నించడం చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

రంజాన్ ఉపవాస వేళలు
ఇఫ్తార్ : బుధవారం సాయంత్రం 6-31 గంటలకు
సహరి : గురువారం ఉదయం 5-03 గంటలకు

గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి

వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని నట్టేట ముంచింది: పాశం



టీడీపీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

గూడూరు, మార్చి 12: ఒక్కచాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని నట్టేటముంచిందని, రానున్న ఎన్నికలలో వైసీపీని గద్దె దించాలని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని వెందోడు గ్రామంలో శంఖారావం - సూపర్‌సిక్స్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు టీడీపీలో చేరడంతో వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం సాగిస్తున్న అరాచకపాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. అవినీతిని ప్రశ్నించే వారిపై అక్రమకేసులు బనాయించి వేధిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క అభివృద్ధి పని జరగలేదన్నారు. పేదలకు అండగా నిలిచేది, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేది టీడీపీయేనని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి బుద్ధిచెప్పి టీడీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో హరిచంద్రారెడ్డి, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు రాజు, మట్టం శ్రావణి, రవిరెడ్డి, మధురెడ్డి, శ్రీనివాసులరెడ్డి, చెంచయ్య, వెంకయ్య, మల్లికార్జున, భాస్కర్, అమరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగు



రాజానాగేశ్వరరావు

గూడూరు, మార్చి 12: నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగు నింపిన వారమవుతామని సునీత సేవాసంస్థ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సారంగం శ్రీనివాసులు, సారంగం సులక్ష్మి అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయ సమీప ప్రాంతానికి చెందిన రాజానాగేశ్వరరావు మృతిచెందడంతో ఆయన నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు అంగీకరించారు. నెల్లూరుకు చెందిన మోడరన్ కంటి ఆస్పత్రి వైద్యులచే నేత్రాలను సేకరించారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఇది 14వ నేత్రదానమని సునీత సేవాసంస్థ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలిపారు.

బీసీలకు అండగా నిలిచేది టీడీపీనే: తెలుగు మహిళలు



సమావేశంలో మాట్లాడుతున్న గుండాల లీలావతి

చిల్లకూరు, మార్చి 12: బీసీలకు అండగా నిలిచేది టీడీపీయేనని తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల లీలావతి అన్నారు. మంగళవారం మండలంలోని కాకువారిపాళెం గ్రామంలో బీసీలకు చంద్రబాబు ప్రకటించిన వరాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ ఆది నుంచి బీసీల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తోందన్నారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 34శాతం రిజర్వేషన్ కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో బీసీలందరూ టీడీపీకి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, మునిశేఖర్‌గౌడ్, కుమార్‌యాదవ్, సతీష్‌యాదవ్, ప్రవీణ్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్‌కు శంకుస్థాపన

వెంకటగిరిటౌన్, మార్చి 12: పట్టణంలోని క్రాస్ రోడ్డులో రూ.1.41కోట్లతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని తారకరామ స్టేడియం నుంచి బంగారుపేట క్రాస్ రోడ్డు వరకు మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారిలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, కౌన్సిలర్లు వెంకటేశ్వరరావు, డిల్లీబాబు, ఆరి శంకరయ్య, కళ్యాణి, రాధ, ఉమామహేశ్వరి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

శిలాఫలకాల ఆవిష్కరణ

వెంకటగిరి టౌన్, మార్చి 12: మున్సిపాలిటీ పరిధిలోని 12 సచివాలయాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల శిలాఫలకాలను వైసీపీ జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటగిరి అభివృద్ధి పథంలో నడవాలంటే వైసీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

దుస్తుల అందజేత

నాయుడుపేట టౌన్, మార్చి 12: పట్టణంలోని బ్రాహ్మణవీధిలో వెలసిన షిరిడీసాయిబాబా మందిర వ్యవస్థాపకుడు కోటూరు వెంకటరాయులు వర్ధంతిని పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త సాయిరాం ప్రసాద్, తులసీ దంపతులు పేదలకు దుస్తులు అందజేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. మందిర సేవాదళ్ సభ్యులు నారాయణ రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, సుబ్బయ్య పాల్గొన్నారు.

అనుమతి లేని చర్చి నిర్మాణాన్ని అడ్డుకోండి

వెంకటగిరి టౌన్, మార్చి 12: మున్సిపాలిటీలోని సుదర్శన్ నగర్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా చేపట్టిన చర్చి నిర్మాణాన్ని అడ్డుకోవాలని స్థానికులు మున్సిపల్ మేనేజర్ రాజ్యలక్ష్మికి మంగళవారం వినతిపత్రం అందించారు. స్పందించిన ఆమె అక్రమంగా చర్చి నిర్మిస్తుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సంబంధిత అధికారులకు అర్జీని అందజేసి పూర్తి వివరాలు పరిశీలించాలని ఆదేశించారు.

నిబంధనలు పాటించండి

నాయుడుపేట, మార్చి 12: గ్యాస్ పైపులైన్ తవ్వకాల్లో నిబంధనలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ జనార్దన రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఏజీపీ పైపు లైన్ రీజనల్ డిప్యూటీ హెడ్ అనిల్‌కుమార్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ ఆనంద్‌తో కమిషనర్ మాట్లాడారు. పైపులైన్ కోసం తవ్విన గుంతలను కాంక్రీట్‌తో పూడ్చివేయాలని, లేకుంటే ఏజీపీ బ్యాంక్ గ్యారెంటీ క్లెయిమ్ చేస్తామన్నారు.

అభివృద్ధి చేయకుండా ఓట్లెలా అడగాలి?

మున్సిపల్ మీట్‌లో కౌన్సిలర్ల ఆవేదన



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ శ్రీమంత్ రెడ్డి - సమస్యలను ప్రస్తావిస్తున్న కౌన్సిలర్ లక్ష్మమ్మ

సూళ్లూరుపేట, మార్చి 12: మున్సిపాలిటీ పాలకవర్గం ఏర్పడి మూడేళ్లయ్యింది.. కనీసం వార్డులో చిన్నపాటి అభివృద్ధి పనులు చేయకుండా త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రజలను ఓట్లు ఎలా అడగాలంటూ వైసీపీ కౌన్సిలర్లు ఆవేదన వెళ్లగక్కారు. మంగళవారం స్థానిక స్త్రీ స్వశక్తి భవనంలో మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి అధ్యక్షతన, కమిషనర్ గంగాప్రసాద్ ఆధ్వర్యంలో సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. 6వ వార్డు కౌన్సిలరు ముత్తుకూరు లక్ష్మమ్మ మాట్లాడుతూ తన వార్డులో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని, ఇళ్ల ముందు, రోడ్లపై మురుగు పారుతోందని పలుసార్లు అధికారులకు విన్నవించుకొన్న పట్టించుకోలేదని, అనేకసార్లు కౌన్సిల్ సమావేశంలో చర్చించినా ఫలితం లేదన్నారు. ఇలాగైతే ఓట్లు వేసిన ప్రజలకు తాము ఏమి సమాధానం చెప్పాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన వార్డులో డ్రైనేజీ సమస్య పరిష్కరించకపోతే మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతానని అల్టిమేటం ఇచ్చారు. కౌన్సిలర్లు సౌజన్య రెడ్డి, మీజూరు రామకృష్ణ రెడ్డి, మునిప్రసాద్, బందిల మహేశ్వర్ తదితరులు మాట్లాడుతూ తాము గెలిచి మూడేళ్లయిన వార్డుల్లో ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదని, సమస్యల ఫొటోలను ప్రజలు తమకు పంపి ప్రశ్నిస్తున్నారని, వారికి ఏమి సమాధానం చెప్పాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాగైతే త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లి ఓట్లు ఎలా అడగాలని అన్నారు. వేసవిలో ముందుగా తాగునీటిపై దృష్టిపెట్టామని, సమస్య ఉన్నచోట అవసమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని కమిషనర్ చెప్పారు. మొత్తం అజెండాలోని 6 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

దౌర్జన్యానికి దిగితే తగిన బుద్ధిచెబుతాం: నెలవల



సమావేశంలో మాట్లాడుతున్న నెలవల సుబ్రహ్మణ్యం

ఓజిలి, మార్చి 12: అధికారం అండచూసుకుని వైసీపీ మూకలు దౌర్జన్యానికి దిగితే తగిన బుద్ధి చెబుతామని సూళ్లూరుపేట నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. ఓజిలి మండలం కురుగొండలో మంగళవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీకి మద్దతుగా పార్టీ నాయకులు పెద్దఎత్తున ప్రచారం చేపట్టారు. ఉదయం 11 గంటలకు కురుగొండకు చేరుకున్న విజయశ్రీ, నెలవల సుబ్రహ్మణ్యం గ్రామంలోని వరసిద్ధి వినాయక దేవాలయంలో పూజలు చేశారు. కరపత్రాలను స్వామివారి పాదాల చెంత ఉంచి ప్రచారాన్ని ప్రారంభించారు. అలాగే దళితకాలనీలో ఉన్న మాతమ్మ ఆలయం, గ్రామంలోని సాయిబాబా ఆలయం, నాగారపమ్మ ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఇంటింటా పర్యటించి టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కురుగొండకు చెందిన టీడీపీ నేత శ్రీనివాసులురెడ్డి ఇంటివద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి విజయశ్రీతో నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను శాంతియుతంగా జరిగేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. దౌర్జన్యం చేసి గెలవాలని కుట్రలకు పాల్పడితే తాము కూడా దీటుగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. దుష్టపాలన అంతమొందించడమే తమ ముందున్న కర్తవ్యమని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని నెలవల అన్నారు. కార్యక్రమంలో ఓజిలి, నాయుడుపేట, పెళ్లకూరు మండలాల టీడీపీ కన్వీనర్లు విజయకుమార్ నాయుడు, కందల కృష్ణారెడ్డి, సంచి కృష్ణయ్య, యూనిట్ ఇన్‌చార్జి పాదర్తి ప్రకాష్ నాయుడు, నాయుడుపేట ఏఎంసీ మాజీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, నియోజకవర్గ అధికారప్రతినిధి సుధాకర్‌రెడ్డి, తిరుపతి పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పాడి వెంకటసుబ్బయ్య, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బూత్ కన్వీనర్లు కీలకపాత్ర పోషించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జలీల్ అహ్మద్

కోట, మార్చి 12: సార్వత్రిక ఎన్నికల్లో బూత్ కన్వీనర్లు కీలక పాత్ర పోషించాలని టీడీపీ మండల అధ్యక్షుడు సర్వోత్తమ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జలీల్ అహ్మద్ అన్నారు. కోటలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలోని 21 పంచాయతీల్లో గల 52 పోలింగ్ బూత్‌లకు సంబంధించి సమీక్ష జరపాలన్నారు. అధికార పార్టీ నాయకులు దొంగ ఓట్లు పోల్‌చేసే అవకాశం ఎక్కువగా ఉన్నందున క్లస్టర్ ఇన్‌చార్జిలు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎక్కడ అశ్రద్ధ వహించరాదన్నారు. సమావేశంలో క్లస్టర్ ఇన్‌చార్జిలు పాదర్తి కోటేశ్వరరెడ్డి, మధుయాదవ్, వరిదిగొల్ల కోటేశ్వరప్రసాద్ యాదవ్, మస్తాన్‌బాషా, చంద్రశేఖర్, రాధాకృష్ణారెడ్డి, వెంకటకృష్ణయ్య, వెంకటేశ్వర్లు, మురళి, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే సంజీవయ్య

నాయుడుపేట టౌన్, మార్చి 12: ముస్లింలకు పవిత్రమైన రంజాన్ మొదటిరోజున మంగళవారం 14వ వార్డు కౌన్సిలర్ షబ్బీర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దనరెడ్డి, సహకార సంఘ మాజీ అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి, కౌన్సిలర్లు చంద్రారెడ్డి, చదలవాడ కుమార్, కావేరిపాకం అశోక్, పాలేటి నాగార్జున, బాబు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

వెంకటగిరి, మార్చి 12: రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానమని ఐటీఐ ప్రిన్సిపాల్ ఉషారాణి అన్నారు. మంగళవారం బంగారుపేట సామాజిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో ఐటీఐలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో రక్తం అందక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వారి ప్రాణాలను రక్తదానం నిలబెడుతుందన్నారు. రక్తదానం చేసిన 37 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

చేయూత చెక్కుల అందజేత

తడ, మార్చి 12: మండలంలోని 3,486 మంది లబ్ధిదారులకు వైఎస్సార్ చేయూత పథకం కింద రూ.3.54 కోట్ల చెక్కు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అందజేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలవి రఘురెడ్డి, వైసీపీ నాయకులు ఆర్మోగం, ఉచ్చూరు మునస్వామిరెడ్డి, సుందరరెడ్డి, నత్తం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట: స్థానిక ఎంకేఎం కల్యాణ మండపంలో మహిళలకు చేయూత చెక్కులను ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి, ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి, పోలూరు పద్మ, చిన్ని సత్యనారాయణ, అయితా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

కోట, మార్చి 12: మండల పరిధిలోని విద్యానగర్‌లో గల షిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం రాత్రి జరిగాయి. బాబా విగ్రహానికి అభిషేకాలు చేసి విశేషంగా అలంకరించారు. ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

వైసీపీ ఓటమే లక్ష్యం: నెలవల

తడ, మార్చి 12: వైసీపీని ఓడించి టీడీపీ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించడమే ప్రతి కార్యకర్త లక్ష్యంగా భావించాలని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకుల దౌర్జన్యాలు, అక్రమాలకు కాలం చెల్లే రోజులు దగ్గరపడ్డాయన్నారు. మాజీ మంత్రి పరసా రత్నం మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు అందరూ కలసికట్టుగా పనిచేయాలని కోరారు. సమావేశంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ, జిల్లా కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బొమ్మన శ్రీధర్, అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్‌రెడ్డి, నాయకులు సెల్వం, శివాజీ, బొమ్మన పళణి, రమేష్, సుధాకర్, జీవ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి



ప్రచారంలో చింతా మోహన్

తడ, మార్చి 12: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ అన్నారు. మంగళవారం తడ, అక్కంపేటల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి నిరుపేద కుటుంబానికీ ఇందిరమ్మ అభయహస్తం పథకం ద్వారా రూ.5వేలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చందన మూడి శివ, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

గూడూరు, మార్చి 12: స్థానిక మినీ గురుకులంలో మంగళవారం రోటరీవెస్ట్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎస్‌వీ రత్నం చారిటీస్ సహకారంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్లు రోహిణి, గంగాధర్‌రెడ్డి, నారాయణ, సత్యశ్రీ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు దంత, కంటి, ఇతర వైద్య పరీక్షలను నిర్వహించారు. ఎస్‌వీ రత్నం చారిటీస్ అధ్యక్షుడు శ్రీకంటి రామమోహన్‌రావు, సనత్‌కుమార్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, నాశిన నాగులు, గిరిబాబు, సిద్దారెడ్డి, రాజ్యలక్ష్మి, శ్యామ్‌సుందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా కార్యదర్శిగా నాగయ్య

చిల్లకూరు, మార్చి 12: గూడూరు నియోజకవర్గ ఓబీసీ మోర్చా కార్యదర్శిగా చిల్లకూరు మండలంలోని తూర్పుకనుపూరు గ్రామానికి చెందిన మిద్దె నాగయ్యను నియమించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు.

ఈద్గా, అయ్యప్ప పూజకు
స్థల కేటాయింపును ఎమ్మెల్యే అడ్డుకున్నారు
మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ



టీడీపీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న రఫీ

నాయుడుపేట, మార్చి 12: ముస్లింల ప్రార్థనా స్థలం ఈద్గాకు 2 ఎకరాలు, అయ్యప్పస్వామి పూజకు ఎకరా భూమిని కేటాయించేందుకు సీఎంవో నుంచి అనుమతులు తీసుకువస్తే ఎమ్మెల్యే సంజీవయ్య అడ్డుకున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్, టీడీపీ నేత షేక్ రఫీ ఆరోపించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీలో ఉన్నప్పుడు తాను స్వార్థం లేకుండా దాదాపు రూ.5 కోట్ల సొంత డబ్బు ఖర్చుపెట్టి పనిచేస్తే తీవ్ర అవమానాలే ఎదురయ్యాయన్నారు. ఇసుక, మట్టి మాఫియా నాయకులకే ప్రాధాన్యం దక్కిందన్నారు. టీడీపీ మతతత్వ పార్టీతో పొత్తు పెట్టుకుందని పెళ్లకూరుకు చెందిన ఓ సీనియర్ నాయకుడు వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ, బీజేపీతో రహస్య ఒప్పందాలు పెట్టుకొని ఎన్‌ఆర్‌సీ, సీఏఏ బిల్లులకు మద్దతు తెలపలేదా అని ప్రశ్నించారు. పెళ్లకూరు పెద్దాయన టీడీపీలోకి వస్తే సాదరంగా ఆహ్వానిస్తామని, వైసీపీలో ఉండే గొడవలు, కొట్లాటలు తప్పిపోతాయని హితవు పలికారు. కార్యక్రమంలో న్యాయవాది పసల చెంగయ్య, పృథ్వీ నిజాం, ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షరీఫ్, ఖలీల్ పాల్గొన్నారు.

టెన్త్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

నాయుడుపేట, మార్చి 12: పదో తరగతి పరీక్షల ఫలితాల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని విశ్రాంత ఉపాధ్యాయుడు చిగురువాడ పద్మనాభం అన్నారు. నాయుడుపేట మండలం అన్నమేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి కిట్లు అందజేశారు. గత ఏడాది పదో తరగతి పరీక్షల ఫలితాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు తన్మయికి రూ.3,500, వెంకీకి రూ.2వేలు, సంధ్యాదేవికి రూ.వెయ్యి అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి

నాయుడుపేట టౌన్, మార్చి 12: మహిళలు ఎంచుకున్న రంగాల్లో అగ్రగామిగా రాణించాలని ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు చేజర్ల చంద్రకళ అన్నారు. నాయుడుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినులతో మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించాలన్నారు. ఉన్నత విద్యతోనే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం సావిత్రి, ఉపాధ్యాయులు వసంతకుమారి, కోమల, షర్మిల, వసుంధర, శ్యామలమ్మ, పద్మావతి తదితరులు ఉన్నారు.

ముగిసిన శివరాత్రి ఉత్సవాలు

నాయుడుపేట టౌన్, మార్చి 12: పట్టణంలోని స్వర్ణముఖినది తీరాన వెలసిన ప్రసూనాంబసమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవాలు ముగిశాయి. చివరి రోజు మంగళవారం రాత్రి వేదపండితులు, మంత్రోచ్చారణల నడుమ వైభవంగా ధ్వజావరోహణం నిర్వహించారు. ఆలయ చైర్మన్ గుడూరు సుధీర్‌రెడ్డి, ప్రధానార్చకులు బాలాజీ స్వామి, కమిటీ సభ్యులు ఉగ్గుమూడి భాస్కర్‌రెడ్డి, అరికొండ జయరామ్. రాధాకృష్ణయ్య, అంకయ్య, సతీష్‌రెడ్డి, అవధానం సుధీర్, రేవతి, చిన్నా పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

చిట్టమూరు, మార్చి 12: మండల పరిధిలోని మల్లాం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం హుండీ లెక్కించారు. గడిచిన ఆరు నెలల కాలంలో హుండీలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.4,81,844 ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ చిల్లకూరు సాయికుమార్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, ఇవో శశాంక్, ఆలయ కమిటీ సభ్యులు పార్థసారథి రెడ్డి, బాలాజి, మణి, సిబ్బంది సుబ్బరామయ్య, శ్రావన్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని తీసుకోండి

బాలాయపల్లి, మార్చి 12: బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సీడీపీవో షంషాద్‌బేగం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెంగమాంబపురం అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. పోషక విలువలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు ఆకుకూరలు, పాలు క్రమంగా తప్పకుండా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజేశ్వరమ్మ పాల్గొన్నారు.